



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 19, సెప్టెంబర్ 2025




## అడవులను పెంచుతూ...
# వనసంపదను కాపాడాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి డీఎంఎఫ్టీ నిధులు
- నీలాద్రి అర్బన్ పార్క్ లో పలు అభివృద్ధి పనులు, అటవీశాఖ మీటింగ్ హాల్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల






**సూర్య బ్యూరో/ సత్తుపల్లి, మేజర్ న్యూస్ సెప్టెంబర్ 18:** సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి, గురువారం సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చైన్ లింక్ ఫెన్సింగ్, ఎకోఫ్రెండ్లీ సఫారీ వెహికల్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్, సిసిఎఫ్ భీమా నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ లతో కలిసి ప్రారంభించారు.

2 లో..

**భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలైన ప్రతి గిరిజన కుటుంబానికి అందించి వారి సంక్షేమ అభివృద్ధితో పాటు గిరిజన విద్యార్థిని విద్యార్థులను ఉన్నత విద్యా వైపు నడిపించుటకు ఐటీడీఏ పనిచేస్తుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్ దిసోం సంస్థ తరపున వచ్చిన బృందానికి తెలిపారు.



## భద్రాచలం ఐటిడిఏను దర్శించిన జార్ఖండ్ రాష్ట్రం దిస్సోమ్ సంస్థ విద్యార్థులు

2 లో..

## విద్యావసతుల విస్తరణకు
# నిరంతర కృషి

2 లో..

- పేదవిద్యార్థుల విద్యాభివృద్ధికి పాలకులు చర్యలు తీసుకోవాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- రామవరం బాలికల గురుకుల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన





## పేద ప్రజల అభివృద్ధికి
# చిత్తశుద్ధితో కృషి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

2 లో..

# అడవులను పెంచుతూ, వనసందనను కాపాడాలి







బ్యాటరీ అపరేటెడ్ వెహికల్ లో కలెక్టర్ ను ప్రక్కన కూర్చోపెట్టుకొని మంత్రి డ్రైవింగ్ చేస్తూ పార్క్ మొత్తం వీక్షించారు. తర్వాత సత్తుపల్లి ఖమ్మం ప్రధాన రోడ్డులోని అటవీశాఖ డివిజన్ కార్యాలయం నందు అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగూచ్ఛం ఉంచి నివాళులు అర్పించి మొక్కను నాటారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పోడియంను ప్రారంభించారు. అనంతరం అటవీశాఖ సత్తుపల్లి కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అడవుల సంరక్షణ పర్యవేక్షణ కోసం అటవీ సిబ్బందికి రక్షణ పరికరాలు, మొబైల్ ఫోన్ లను మంత్రి అందజేశారు. . ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ సుందరీకరణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజల హృదయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు చిరస్థాయిలో నిలిచిపోతారని అన్నారు. బేతుపల్లి హై లెవెల్ కెనాల్, వేంసూరు ఎత్తిపోతల పథకం వంటి కొన్ని అభివృద్ధి పనులను భగవంతుడు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో పూర్తిచేసే అవకాశం సత్తుపల్లి ప్రజలు తనకు అందించారని మంత్రి తెలిపారు. రాజకీయాల, పార్టీలకతీతంగా సత్తుపల్లి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే లైన్, నీటి పారుదల సౌకర్యం కల్పన అభివృద్ధి పనులు జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సత్తుపల్లి గౌరవం కాపాడే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేయాలని అన్నారు. నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు తయారు చేస్తే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. సత్తుపల్లిలో జరిగే పని రాష్ట్రమంతా విస్తరించేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న చెరువు, బడి, కళాశాల, రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థిక పరిస్థితులకు ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. సింగరేణి వల్ల సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలో ఉత్పన్నమయ్యే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ నష్టపోయిన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా సంబంధిత శాఖ మంత్రి, సింగరేణి ఎండితో చర్చిస్తామని, దీనికి అనుగుణంగా సమగ్ర రిపోర్టు తయారు చేయాలని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద యాతాలకుంట టన్నెల్, ఇతర పనులు పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేస్తే రాబోయే జూన్ నాటికి గోదావరి జలాలను తీసుకుని వస్తానని మంత్రి తెలిపారు. వేంసూరు మండలానికి కృష్ణ జలాలతో పాటు గోదావరి జలాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో కల్లూరు గూడెంలో మరో ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట ఉత్పత్తి పెరిగేందుకు తెనే టీగలను పెంచాలని అన్నారు.

చిన్నపిల్లలు ఆకర్షితులయ్యే విధంగా జంతువులు, ఇతర వసతులను పార్కులో ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన పూర్తి సహాయ, సహకారం ప్రభుత్వం తరపున అందిస్తామని అన్నారు. మొక్కల పెంపకం ప్రణాళిక ప్రకారం చేయాలని, రోడ్ల విస్తరణ ప్రణాళికలు ఉన్న ప్రదేశాలలో రోడ్లకు కొంత దూరంలో మొక్కలు పెట్టాలని, కరెంట్ తీగలు క్రింద ఎటువంటి మొక్కలు పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ మైనింగ్ ద్వారా వచ్చే దుష్పరిణామా లను తగ్గించేందుకు వీలుగా అర్బన్ పార్క్ ను వీలైనంత మేరకు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, మంత్రివర్యులతో కలిసి నీలాద్రి అర్బన్ పార్క్ లో అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. అర్బన్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆటవీ శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. సాంకేతికతను వినియోగిస్తూ నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ లో మనం సృష్టించిన వన సంపదను శాశ్వతంగా కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ సంరక్షణ కోసం అటవీ శాఖకు డ్రోన్ కెమెరాలను అందించడం జరుగుతుందని, వెలుగు మట్ల, నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ ఫారెస్ట్ సందర్శనకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చేలా చూస్తే వన సంపద సంరక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు. వీకెండ్స్ లో పిల్లలు అర్బన్ పార్కు వచ్చి సరదాగా గడిపేలా ఏర్పాట్లు చేయాలని, దీని ద్వారా పార్క్ ఆదాయం పెరిగి పార్క్ నిర్వహణకు నిధులు ఉపయోగ పడతాయని అన్నారు. పార్కులో ఆనిమల్స్ పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి నెలా అటవీ సంరక్షణ కోసం ఎఫ్.పి.సి. కమిటీ సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో ఉత్పన్నమయ్యే చిన్న, చిన్న సమస్యలు ఏర్పాటుకు పరిష్కరించుకోవాలని అన్నారు. అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఎస్ఎఫ్ఎస్ మంజుల, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

**సూర్య బ్యూరో/ కూసుమంచి, మేజర్ న్యూస్ సెప్టెంబర్ –18:**

పేద ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి, గురువారం కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కూసుమంచి గ్రామంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణాలకు, చేగొమ్మ గ్రామంలో 49 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ నిర్మాణాలకు, కేశవాపురం గ్రామపంచాయతీ చింతల తండా గ్రామంలో 20 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చేగొమ్మ గ్రామంలో 20 లక్షల రూపాయలతో ఆరోగ్య కేంద్రం, 20 లక్షల రూపాయలతో పంచాయతీ భవనం, మంచి నీటి పథకానికి 4.5 లక్షలు ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

ప్రజలు అందిస్తున్న సహకారంతో ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయల తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు.

రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు.

గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.

ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు.

అంతకుముందు మంత్రి కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 18 కళ్యాణలక్ష్మి, ఇద్దరు షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని ఎస్ఐగా ఎన్ వీరేందర్



చింతకాని సూర్య మేజర్ న్యూస్: చింతకాని నూతన ఎస్ఐగా ఎన్ వీరేందర్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో సత్తుపల్లిలో పనిచేసిన వీరేందర్ చింతకాని ఎస్ఐగా నియమింపబడగా ఇప్పటివరకు చింతకాని ఎస్ఐ గా పని చేసిన ఎస్కే నాగుల్ మీరా ఖమ్మం హెడ్ కోటర్స్ కు బదిలీ పై వెళ్లారు.

## విద్యావసతుల విస్తరణకు నిరంతర కృషి

కొత్తగూడెం ఆర్ సీ,సూర్య(మేజర్ న్యూస్)– విద్యా వసతుల విస్తరణకు నిరంతరం కృషి చేస్తున్నానని విద్యార్థి పేద విద్యార్థులు అసౌకర్యాలతో విద్యను అభ్యసిస్తే సరైన ఫలితాలు ఉండవని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని రామవరం ఏరియా బాలికల గురుకుల పాఠశాలలో రూ.5 కోట్ల ఐటీడీఏ నిధులతో చేపట్టనున్న వసతి గృహాల నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఎక్కువ శాతం గిరిజన గిరిజనేతర పేద విద్యార్థులు గ్రామీణ విద్యార్థులు మస్తీ గృహాల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారని వీరిని మరింత ప్రోత్సహించి ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అందుకోసం ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి తక్షణమే వాటి పరిష్కారానికి సంబంధించిన నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆశ్రమ పాఠశాలలో, వసతి గృహాల్లో కనీస మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి నివేదించాలని తద్వారా నిధులు రాబట్టాలని కోరారు. విద్యాసంస్థల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కూనంనేని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఆర్సీవో అరుణకుమారి, ప్రిన్సిపల్ శిరీష, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జాములయ్య, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, మర్రి గోపి కృష్ణ, తూముల శ్రీను, అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఐటిడిఏను దర్శించిన జార్ఖండ్ రాష్ట్రం దిస్సోమ్ సంస్థ విద్యార్థులు

గురువారం తన చాంబర్లో జార?ండ్ రాష్ట్రం దిసోమ్ సంస్థ నుండి వివిధ రాష్ట్రాలకు చెందిన 25 మంది యువ విద్యార్థులు భద్రాచల ఐటిడిఏ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి తెలుసుకోవడానికి వచ్చిన బృందం ఐటిడిఏ పిఓ బి, రాహుల్ ఛాంబర్లో కలిసి గిరిజనులకు అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పి ఓ వివరించారు. ఆదివాసి గిరిజన మహిళలకు సబ్బులు, మిల్లెట్ బిస్కెట్స్, నాప్కిన్ వంటి వస్తు తయారీ యూనిట్లను, న్యూట్రి బాస్కెట్, చిక్కి యూనిట్, దాల్ మిల్, బ్రిక్స్ తయారీ, న్యూట్రి డ్రైమిక్స్, ఇప్పపువ్వు లడ్డు యూనిట్ మరియు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పై చదువుల కొరకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పథకాల ద్వారా గిరిజనుల కొరకు వివిధ రకాల సంక్షేమ పథకాలు అందించి వారిని ఆర్థికంగా తీర్చిదిద్దు తున్నామని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యను పునాది నుండి బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్, కెరీర్ గైడెన్స్ ఇతర కార్యక్రమాల ద్వారా ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నామని, వై టి సి ద్వారా నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు పలు అంశాలలో స్వయం ఉపాధి శిక్షణ నుంచి ఉపాధి రంగాల వైపు ప్రోత్సహిస్తున్నామని, ఆదివాసుల సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించేందుకు కృషి చేస్తున్నామని, గిరిజన సంస్కృతి రాబోయే తరానికి తెలిసే విధంగా గిరిజన మ్యూజియం ఏర్పాటు చేశామని, గిరిజనుల యొక్క గోత్రాలు స్వీకరించి ఇలవేల్పుల గ్రంధాన్ని రూపొందిస్తున్నామని, ఎక్కువ శాతం ఐటిడిఏ ద్వారా నిరుపేద గిరిజన కుటుంబాల సంక్షేమానికి పాటుపడు తున్నామని తెలియజేశారు. దిసోమ్ సంస్థ స్థాపకులు బిరేన్ భాటు మాట్లాడుతూ దిసోమ్ సంస్థ విద్యార్థులు 15 నెలలు దేశ పర్యటనలు చేస్తూ వివిధ ప్రాంతాల్లోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకుంటారని, భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం అద్భుతంగా తీర్చిదిద్దారని, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదివాసి ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్రం నుండి గిరిజ మావిలన్, అస్సాం రాష్ట్రం నుండి మిజింగ్ నర్జరి, మహారాష్ట్ర నుండి మునిర్, ఆంధ్రప్రదేశ్ నుండి శ్రీను సోడే మరియు లెనిన్ సోడే, ఇండిజినెస్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నుండి పాయం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా పై డీలర్స్ కు అవగాహన

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏవో అనిల్ కుమార్ అధ్యక్షతన 33వ క్లాస్ ప్రాక్టికల్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు. రైతులకు నానో యూరియా నానో డిఏపి వలన రైతుకు ప్రజల జీవనం పై కలిగే ఉపయోగాలు డ్రోన్ ద్వారా పిచికారి విధానాల డీలర్స్ కు వివరించారు. డీలర్ నరెడ్ల శ్రీను ఆయిల్ ఫామ్ అంతర పంటగా వేసిన మొక్కజొన్న పంటను డీలర్స్ అందరు పాల్గొని వారి అనుభవాలను విశ్లేషించారు. డీలర్స్ నరెడ్ల శ్రీనివాస్, తాళ్లపల్లి నాగేశ్వరరావు, బూర్ణ రాంబాబు, బోడ లఖపతి, యాకరాజు డీలర్స్ సభ్యులందరికీ అతిథ్యాన్ని కల్పించిన ఫెసిలిటేటర్ డేవిడ్ జయపాల్ ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు.



# విజయవాడ తరలి వెళ్లిన జేబీపీ శ్రేణులు

**-జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**





**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయాలని ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలనే డిమాండ్ తో జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో విజయవాడలో ధర్నాచౌక్ లో జరిగే మహాధర్నా కార్యక్రమానికి కొత్తగూడెం నుండి జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఆధ్వర్యంలో భారీ వాహన శ్రేణితో విజయవాడ బయలుదేరారు. ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి వైద్య విద్యను అందించాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన మెడికల్ కళాశాలలలో 12 మెడికల్ కళాశాలలను పి.పి.పి పద్ధతిన ప్రైవేటుపరం చేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలని కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ అనుబంధ మతోన్మాద బీజేపీ ప్రభుత్వం దశలవారీగా రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేస్తున్నారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలే కాకుండా అగ్రవర్ణాలలోని పేదలకు కూడా నష్టం వాటిల్లే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, దీన్ని మేధావులు విద్యావంతులు యువకులు విద్యార్థులు కూటమి ప్రభుత్వ కుటిల ప్రయత్నాలను ఎండగట్టాలని కోరారు కూటమి ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కొరకు తీసుకొచ్చిన జీ.ఓ ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెబీపీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, వినయ్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మిట్ట నరసింహారావు,పోలే కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యం చాటుకున్న ముస్లిం దంపతులు : షేక్ కరీం-గౌసియా

**– భవాని మాలదారులకు భోజనం వడ్డించిన ముస్లిం దంపతులు**



అశ్వారావుపేట,ఆర్సి సూర్య(మేజర్ న్యూస్)– మంచి పనులు చేయడంలో మతం ఎలా అడ్డంకిగా మారకూడదో చూపిస్తూ, మతం ఇళ్లకే పరిమితం కావాలని,మనమంతా మనుషులం మానవత్వమే మన మతం అని ముస్లిం దంపతులు షేక్ కరీం–గౌసియా అన్నారు. అశ్వారావుపేట మండలం, ఆసుపకా గ్రామానికి చెందిన షేక్ కరీం–గౌసియా దంపతులు భిన్నత్వంలో ఏకత్వం చాటేలా భవాని మాలదారులకు భోజనం ఏర్పాటు చేసి, భోజనం స్వయంగా వారే వడ్డిచ్చి మతసామరస్యాన్ని చాటారు. ఎంతో కఠోరమైన దీక్ష చేస్తున్న భవానిలకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని అభిప్రాయపడ్డారు. కుల మతాలు వేరైనా మానవత్వంతో సమభావనతో మెలగాలని కోరారు. అందులో భాగంగా భవానీలకు వడ్డించడమే కాకుండా వారితో పాటు కలసి భూజించడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మత భేదాలు పక్కన పెట్టి మానవత్వాన్ని ప్రాధాన్యం ఇచ్చిన ఈ దంపతుల సేవ చూసి స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. భోజనం చేసిన భవానిలు కూడా ఆనందంతో ఆశీర్వదించగా,అక్కడున్న వారందరికీ ఇది ఒక మధురానుభూతిని కలిగించింది.

## గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

**–భద్రాచలం సబ్ కలెక్టర్ మృణా ల్ శ్రేష్ట...**

భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)– డిగ్రీ కళాశాల ప్రక్కన ఉన్న కరకట్టపై, గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట ఇంకా తిథిగా విచ్చేసి . మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్షలేకుండా నిరంతరం మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న గ్రీన్ భద్రాద్రి సంస్థ సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని, మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, పాస్ట్ ప్రెసిడెంట్స్ పల్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జునరావు, గంగాధర వీరయ్య, బిర్రు సుధాకర్, రామరాజు, సుభాష్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## స్వశక్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం ప్రారంభించిన డాక్టర్ సంకీర్తన





అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో రైతు వేదికలో మహిళల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన స్వస్తి నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు బుధవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారులి. ఆరోగ్యకరమైన మహిళలు ఉన్నప్పుడు బలమైన కుటుంబాలు సాధ్యమవుతాయని అన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో మహిళలకు పలు రకాల ఆరోగ్య పరీక్షలు సేవలు అందించారు. ముఖ్యంగా అసంక్రమిత వ్యాధులైన రక్తపోటు, మధుమేహం వంటి వాటికోసం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అలాగే మహిళలకు ఎక్కువగా ప్రభావితం చేసే నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిని గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. సరైన పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కిశోర బాలికలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించారు. టీవీ వ్యాధిని గుర్తించడానికి పరీక్షలు చేశారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులకు అవసరమైన వైద్య సేవలు అందించారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించిన కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు, యుక్త వయసులో ఉన్న బాలికలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించారు. సరైన ఆహారపు అలవాట్ల పై సలహాలు సూచనలు ఇచ్చారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. వృద్ధులు ఆరోగ్య సమస్యల కోసం ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సాయి మోహన్ ఎండి, ఆయుర్వేద వైద్యురాలు అరుణ, సూపర్వైజర్ పుష్పవతి, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ కు సత్కారం

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఆళ్లపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ మండల ప్రజలతో మమేకమై రెండు నెలలపాటు చురుకుగా విధులు నిర్వహించిన వారు ఖమ్మం జిల్లాకు బదిలీ కావడంతో ఆర్ఐ రామయ్య,తాసిల్దార్ సిబ్బంది శాలువతో ఘనంగా సత్కరించారు.



## బీజేపీ మండల కమిటీఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**-స్వచ్ఛభారత్ శ్రమదాన్ నిర్వహణ**



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించ తలపెట్టిన బీజేపీ సేవాపక్షం కార్యక్రమాల నేపథ్యంలో భద్రాచలం బ్రిడ్జి సెంటర్ లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గోదావరి మాత విగ్రహం చుట్టు, పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్థాపించిన గోదావరి మాత విగ్రహం ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ప్రాధాన్యత కలిగిన విగ్రహం అని అన్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పవిత్ర పుణ్య క్షేత్రంలో నది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, భవిష్యత్తు తరాల కోసం సంప్రదాయాన్ని కాపాడు కోవడం మన బాధ్యత అన్నారు. దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సేవాపక్షం కార్యక్రమం ద్వారా ప్రజల్లో సేవా భావాన్ని కలిగించడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించుచున్నట్లు ఆయన తెలిపారు. రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, శుభ్రతా డ్రైవ్‌లు, మొక్కల నాటడం వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించుతున్న నేపథ్యంలో భద్రాచలం పుణ్యక్షేత్రం గోదావరి నది పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, సేవా పక్షం కన్వీనర్ ముత్యాల చంద్రశేఖర్, కో కన్వీనర్ పేరం ఉపేందర్, శేరు శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, పి.సి. కేశవ్, ఓబీసీ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు గార్లపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ గాట్ల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసి సదుపాయాలు కల్పించండి

**– బిఆర్ఎస్ నాయకులు జూపెల్లి దుర్గాప్రసాద్**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** బతుకమ్మ గాట్లు వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసి సదుపాయాలు కల్పించాలని బిఆర్ఎస్ నాయకులు జూపెల్లి దుర్గాప్రసాద్ కోరారు. ఈ మేరకు కొత్తగూడెం నగరపాలక సంస్థ పాల్వంచ లోని కార్యాలయంలో లో కమిషనర్ కి బతుకమ్మ గాట్లకు సంబంధించిన వివిధ సమస్యలు అంశాలపై వినతి పత్రం అందించడం జరిగింది. అనంతరం దుర్గాప్రసాద్ కమిషనర్ కి సమస్యలను వివరిస్తూ బతకమ్మ గాట్ల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని వీధి దీపాలు మైక్ సెట్లు మంచినీరు సదుపాయాలు, పరిసర ప్రాంతాలు శుభ్రత, చెరువు ప్రాంతాల్లో బతుకమ్మ ఘోట్ల వద్దకు వచ్చే మహిళలకు పిల్లలకు దారి మార్గంలో కుక్కల బెడద లేకుండా చూడాలని ఆకులాదకరమైన వాతావరణంలో పండుగ జరుపుకునే విధంగా చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ అధికారులతో చర్చించి కచ్చితంగా ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాయుడు, పార్టీ నాయకులు తెలంగాణ సురేష్, పట్టా బాబురావు, సోను, పండు, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# జనాల గుండెల్లో దండా బత్తుల నరేష్‌ది ప్రత్యేక స్థానం

**-కౌన్సిలర్ తోనే ఆగుతాడా**
**ఉన్నత పదవి అలంకరిస్తాడా ?**



**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వరావుపేట స్థానిక ఎన్నికలు పరిగణలోకి తీసుకుంటే అశ్వరావుపేట ప్రజానీకానికి పరిచయం లేని పేరు దండా బత్తుల నరేష్. ఈయన స్థానం ప్రజా మనసుల్లో వేరు. మూడు దఫాలుగా వార్డుల్లో నిలబెట్టిన వాడే నాయకుడు గెలిపించిన వాడే సమర్థుడు. ఆలా నడుచుకుంటూ వచ్చిన నాయకత్వం ఇవాళ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్గా ఉన్న నాయకులల్లో దండ బత్తుల నరేష్ ఒకడు. సాదాసీదా రాజకీయాలలో కౌన్సిలర్ గా పోటీ చేసి ఆగుతాడా లేదా ఆపుతారా...? ప్రజలలో నానుడిగా ఉన్న దండ బత్తుల నరేష్ కౌన్సిలర్గా ఆగితే ఎటువంటి ఉపయోగం లేదు ఉన్నత పదవిని స్వీకరిస్తే 100కు 100% ప్రజలకు న్యాయం జరిగిద్ది పేదవాడికి మంచి జరిగిద్ది అనేది ప్రజలు అనుకునే మాట. అనునిత్యం ప్రజాజీవనంలో ఆయనది ప్రత్యేక శైలి ప్రజా లోటుపాట్లను పరిష్కరించడంలో ఆయనకు ఆయనే సాటి జిల్లా నాయకత్వం దండా బత్తుల నరేష్‌ను ఎంతవరకు తీసుకెళ్తుందో వేచి చూడాలి

-షేక్ ఫాతిమా .....అశ్వరావుపేట

నరేష్ పదిమంది మంచి కోరుకునే ఆయన ఎన్నో రకాలుగా మా శ్రేయస్సు కోరుకున్నదే తప్ప ఎవరిని ఎప్పుడు కించపరిచే వ్యక్తిత్వం అయిింది కాదు. ఆయనకు లేకపోయినా పది మందికి పెట్టాలి అనే తత్వం ఆయనకుంది అలాంటి ఆయన ఎక్కడ పోటీ చేసిన నిర్మొహమాటంగా ఎటువంటి ఆంక్షలు **లేకుండా స్వాతంత్రంగా ప్రచారం చేయడానికి మేము సంసిద్ధం.**

**-విజయలక్ష్మి 4వ వార్డు అశ్వరావుపేట**

పదిమందికి మేలు చేసే తత్వం ఉన్న వ్యక్తి ఎక్కడున్నా మా మనసుల్లో ఉన్నత శిఖరాలను ఉన్నట్లేనండి అలాంటాయన పదిమందికి మంచే చేసే స్థానంలో ఉంటే మేము ఎప్పుడు ఆయన వెంటే ఉంటా ము. ఆయన గురించి మేము విన్న ప్రతిసారి మంచి మనిషి స్నేహ పూరిత వాతావరణంలో మంచి చేసే సానుకూల శైలితో ఉంటారు అని చెప్పి మాకు తెలిసింది ఊరు మొత్తం కూడా ఆయన మంచివాడు అనే పేరు ఉంది ఆయన పార్టీలకు అతీతంగా ఏ పార్టీలోకి వెళ్ళిన మేము ఆయనతో నడవడానికి సిద్ధం.

## పంచాయితీ కార్మికుల జీతాల బకాయిలు పలు సమస్యలపై డిపిఓకి వినతి పత్రం

అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలో పంచాయతీ



కార్మికుల జీతాల బకాయిలు పలు సమస్యలపై ఏఐటీయూసీ నాయకులు గురువారం జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం అందజేసారు. ఏఐటీయుసి పంచాయతీ కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వెల్పుల మల్లికార్జున్ మాట్లాడుతూగత ఐదు నెలల నుండి వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నారు రాబోయే దసరా పండగ పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని. గుర్తింపు కార్డులు ఇవ్వాలని 51 జీవోను రద్దు చేయాలని వేతనాలు చెల్లించాలని. జిల్లాలో ఆన్లైన్లో పేరు లేని వారిని ఆన్లైన్లో పేర్లు చేయించాలని. 2011 జనాభా ప్రకారం కాకుండా ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం సిబ్బందిని నియమించాలని వేతనాలు ప్రతినెల చెల్లించాలని డిమాండ్ చేసారు. గ్రామాలలో గ్రామపంచాయతీ కార్మికులు పారిశుద్ధ్యం పనులు చేస్తూ పారిశుద్ధ్య పనులు చేస్తూ వారి ఆరోగ్యాలు పాడు చేసుకుంటూ గ్రామ ప్రజలను ఆరోగ్యాలను కాపాడుతున్న కార్మికులకు ఈ ప్రభుత్వం జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సరైనది కాదని వెంటనే బకాయి జీతాలు చెల్లించాలని లేని యెడల రాబోయే రోజులలో సమ్మె చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యేదెల్లి శ్రీను సిహెచ్ శ్రీనివాసరావు. తాండ్ర రవి. వంక మధు. తాటి నరసింహారావు. సున్నం శ్రీను. ఇస్లావత్ రాజు. వంకా పృథ్వి. వివిధ మండలాలు నుండి కార్మికులు నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## వెదురు కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ప్రపంచ వెదురు దినోత్సవంలో మొలుగూరి తిరుపతి



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) -సంచార జాతుల్లో ఒకటైన మేదర కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని వెదురు పారిశ్రామిక సంఘం నాయకులు మొలుగూరి తిరుపతి అన్నారు. స్థానిక 21 వ వార్డు మేదరి బస్తీలో జరిగిన ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనాదిగా వెదురుపై జీవిస్తున్న కార్మికులు ప్లాస్టిక్ యుగం రావడంతో కుటుంబాలను పోషించుకోలేక దీనవస్థలో ఉన్నారని, వెదురు ఉత్పత్తులకు మార్కెట్లో సరియైన ఆదరణ లేకపోవడంతో దుర్భరమైన జీవితాలను అనుభవిస్తున్నారని అన్నారు. కాబట్టి ప్రభుత్వం మేదర కులస్తుల బాధలను అర్థం చేసుకొని ఉచితంగా వెదురు సప్లై చేయాలని, అదేవిధంగా కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు.ఈ సందర్భంగా మేధర బస్తీలో వెదురు ఉత్పత్తుల స్టాల్ ను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళ రాధాకృష్ణ, రమ్య దీప్తి, పుట్ట దామోదర్, విజయ, బొల్లం రాజేందర్, నరసమ్మ, కొంటు రమేష్, లక్ష్మీశ్రీ,, కొంటు కళావతి, పట్నూరి సంజీవరావు, సన్నిహిత, ఏ కుల రాము, ఏ కుల ఉపేంద్ర, సత్రం సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల వేతన కోతలు వెనక్కి తీసుకోవాలి

**-రెండు నెలల ఆలస్యం తర్వాత**
**కోత విధించడం అన్యాయం**
**-మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా**



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- రాష్ట్రంలోని మైనారిటీ గురుకులాల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు (టిజిటి), పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు (పిజిటి), మరియు జూనియర్ లెక్చరర్ల (జేఎల్) వేతనాలను గతంలో మాదిరిగానే యథావిధిగా కొనసాగించాలని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రెండు నెలల తర్వాత తాజాగా వేతనాలు విడుదల చేసిన ప్రభుత్వం, అందులో భారీ కోతలు విధించడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తూ, నిరంతరం శ్రమిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల వేతనాల్లో ఈ కోతలు వారిని తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నాయని యాకూబ్ పాషా వాపోయారు. ప్రభుత్వం జూనియర్ లెక్చరర్లకు రూ 11,600, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లకు రూ 13,195, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లకు రూ 10,460 చొప్పున కోతలు విధించినట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకొని, గతంలో మాదిరిగానే యథావిధిగా వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు.

## ఘనంగా ఉపాధి నైపుణ్య శిక్షణ ముగింపు కార్యక్రమం

లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధి నైపుణ్య శిక్షణ ముగింపు కార్యక్రమ ప్రిన్సిపాల్ డాక్టర్.పద్మ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.గత నెల రోజులుగా ఉచితంగా శిక్షణ ఇచ్చిన ఉన్నతి ఫౌండేషన్ నిర్వాహకుడు అభిషేక్ , ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. పూర్ణచందర్ , కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా. ఎన్.అనిత ధన్యవాదాలు తెలుపుతు సన్మానించారు.ఈ కార్యక్రమములో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ



లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాలలో కళాశాల ఎఫ్.ఎ.సి. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. పద్మ అధ్యక్షతన నూతన విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కళాశాల పూర్వ వైభవం గురించి, కళాశాలలో ఉన్న సౌకర్యాలు, విధానాలు, నియమాల గురించి తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె . వనజ మాట్లాడుతూ క్రొత్తగా చేరిన విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ వేదుక ఒక మంచి వేదిక అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పది నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

గుండాల,సూర్య (మేజర్‌న్యూస్) - గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు పది నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని, క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జీవో నెం.60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ వజ్జ సుశీల డిమాండ్ చేశారు. తాసిల్దార్ కార్యాలయం ముందు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 7 రోజులుగా సమ్మె చేపడుతున్న కార్మికుల శిబిరం వద్దకు వెళ్లి గురువారం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పోస్టుమెట్రిక్ హాస్టల్ లో పనిచేస్తున్న కార్మికులకు పది నెలలుగా వేతనాలు రావడం లేదని, 2022 అక్టోబర్ వరకు రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జీవో ప్రకారం వేతనాలు నెలకు రూ.12,600 చెల్లించారని, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుండి జీవో నెం.527(2017 లో వచ్చిన జీవో) ను పంపించి పీఎంహెచ్ హాస్టల్స్ లో క్యాటరింగ్ విధానం అమలు చేయాలని నిర్ణయించినట్లు అధికారులు పేర్కొన్నారని, 527 జీవో ప్రకారం క్యాటరింగ్ విధానం అమలు చేసిన ఫలితంగా వేతనాలు రూ 12 వేల నుండి రూ 9 వేలకు తగ్గించారని ఫలితంగా కార్మికులు చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేశారని, ప్రస్తుతం వీటిని అమలు చేయడం లేదని, వేతనాలను పెంచాల్సింది పోయి తగ్గించడం, ఉన్న సౌకర్యాలను తొలగించడం అన్యాయమని అన్నారు. జీవో నెం.527ను రద్దు చేసి, పాత పద్ధతిలోని రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ సిఐటియు నేత పార్వతి, తోలెం లక్ష్మి, పొంబోయిన లక్ష్మి, వెంకట నర్సమ్మ, పార్వతి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిరంతర కృషితో మెరుగైన ఫలితాలు సాధ్యం....



-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-ఒకసారి చేసిన పొరపాట్లను మరోసారి పునరావృతం చేయవద్దు
-ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సన్నద్ధం కావాలి
-ఖమ్మంలో నిట్, ఐఐటీ విద్యార్థినుల కొరకు తొలి మైనారిటీ సొసైటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్
- ఖమ్మం టి.జి.ఎం.ఆర్.జె.సి. బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్యార్థులు నిరంతరాయంగా కృషి చేస్తే మెరుగైన ఫలితాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం రాపర్తి నగర్ లోని టి.జి.ఎం.ఆర్.జె.సి బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంబి ంచారు. కాలేజ్ లో లైబ్రరీ, పాఠ్యపుస్తకాలు, తరగతి గదులను తిరుగుతూ సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినీల తల్లిదండ్రులతో కలెక్టర్ ముచ్చటించారు. పిల్లలకు విద్యావస రాలను కల్పించామన్నారు. విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించి, వారికి ప్రేరణని చ్చేలా తన జీవిత అనుభవాలను కలెక్టర్



పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో విద్యార్థినుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ చాలా క్లిష్టమైన దశ అని, మన భవిష్యత్తు ఇంటర్ పై ఆధారపడి ఉంటుందని, తన జీవితంలో కూడా ఇంటర్ దశలో బాగా రాణించడం వల్ల బిట్స్ పిలానీ లో సీటు వచ్చిందని, తర్వాత సివిల్స్ రాయడం జరిగిందని అన్నారు.ఇంటర్ లో బాగా చదివితే మంచి కెరియర్ లభిస్తుందని అన్నారు. డిగ్రి, ప్రొఫెషనల్ కోర్సులు చదివేందుకు మంచి కళాశాలలో సీటు సంపాదించడం చాలా ముఖ్యమని అన్నారు. పోటీ పరీక్షలో రాణించి మంచి కళాశాలలో సీటు సంపాదిస్తే నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, మంచి వాతావరణం లభిస్తుందని, మన సామార్థ్యాన్ని పూర్తి స్థాయిలో బయటకు తీసుకొనిరావచ్చని అన్నారు.సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా నీట్, జేఈఈ పోటీ పరీక్షలు రాసేందుకు నాణ్యమైన శిక్షణ మంచి నైపుణ్యం కల్గిన అధ్యాపకులు అందించడం జరుగుతుందని, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా బోధన ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల స్టడీ మెటీరియల్స్ అందిస్తామని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. పోటీ పరీక్షల్లో రాణించాలంటే మనపై మనకు అపార నమ్మకం ఉండాలని, ఏ సందర్భంలో కూడా అపనమ్మకం దరిదాపుల్లోకి రానివ్వద్దని అన్నారు. సక్సెస్ కు షార్ట్ కట్స్ ఉండవని, కష్టపడితేనే మన లక్ష్యాలను మనం చేరుకోవచ్చని అన్నారు. మనం ఒత్తిడి తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యం కాదని, పరీక్షలకు బాగా ప్రిపేర్ అయి ఒత్తిడినీ దూరం చేసుకోవాలని అన్నారు.ప్రతి రోజూ ఏ సబ్జెక్టు ఎంత చదవాలి అనే అంశం ముందుగా ప్రణాళిక తయారు చేసుకొని దానిని కట్టుదిట్టంగా అమలు



చేయాలని అన్నారు. జీవితంలో విజయాల కంటే మనం వైఫల్యాల నుంచి ఎక్కువ నేర్చుకుంటామని,ఒకసారి చేసిన పొరపాటు మరోసారి పునరావృతం కాకుండా జాగ్రత్త పడితే మంచి విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు.మనం ఇతరులతో ఎప్పుడూ పోటీ పడవద్దని, గతంలో మనకు వచ్చిన ఫలితాల కంటే మెరుగ్గా రాణించేందుకు కృషి చేయాలని, ప్రతి రోజూ ఫ్రెష్ గా స్టార్ట్ చేయాలని,పాత విషయాలను, వైఫల్యాలను ఆలోచిస్తూ సమయం వృధా చేయవద్దని అన్నారు. వైఫల్యాలతో మన ప్రయత్నాలను ఆపవద్దని, తన జీవితంలో కూడా 5వ ప్రయత్నంలో ఐఏఎస్ కు సెలక్ట్ కావడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, మైనారిటీ శాఖ ఆర్ఎల్సీ అరుణకుమారి, ప్రిన్సిపాల్ చుండు అఖిల, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## మారణించిన హెడ్ కానిస్టేబుల్ కు నివాళులు అర్పించిన పోలీసులు

**కారేపల్లి -సూర్య మెజర్ న్యూస్ :**
కారేపల్లి పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు నిర్వహిస్తూ... ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురై హైదరాబాద్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ ఇస్లావత్ శివ ఈ రోజు గురువారం ఉదయం మరణించారు. ఈ నేపథ్యంలో మృతదేహాన్ని మృతిని స్వగ్రామమైన రాజేశ్వరపూరం కు తరలించారు. మరణ వార్త తెలుసుకున్న తెలుసుకున్న కారేపల్లి ఎస్సై గోపి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, తోటి పోలీసు సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి నివాళు లు అర్పించారు. దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**కల్లూరు సెప్టెంబర్19(సూర్య న్యూస్):**
విద్యుత్ మరమ్మత్తుల కారణంగా టౌన్-1 పరిధిలో ఖమ్మం వెళ్లేటప్పుడు రోడ్డుకి కుడి ప్రక్కన జూనియర్ కాలేజీ నుంచి తిరువూరు క్రాస్ రోడ్డు వరకు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం2గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం



కలుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏ ఈ వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు .

# ఉచిత చేతి పంపులు ఏర్పటు

-సిడిఎ కార్యదర్శి ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రెవ ఎనోష్ కుమార్

**కల్లూరు సెప్టెంబర్18(సూర్య న్యూస్):**
మండల పరిధిలో పేరువంచ యన్టీఆర్ కాలనీ, చంద్రుపట్ల గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో 1.60 లక్షల రూపాయలతో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపులను గురువారం సిడిఏ కార్యదర్శి,ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలియజేయటం జరిగిందన్నారు. ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా 1.60 లక్షల రూపాయల విలువగల ఉచిత చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.మండల పరిసర ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోట గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఉచితంగా చేతిపంపులను వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు వారిని పూల మాలలతో శాలువాలతో ఘనంగా సన్మాని





ంచారు.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,తాళ్లూరి సుమన్, పూర్ణచందర్రావు, గొల్లమందల ప్రసాద్ ,కాటమనేని వెంకటేశ్వరరావు, బొక్క వెంకటేశ్వర్లు, ఇనపనూరి ముత్తయ్య ,వల్లభనేని రవి గ్రామస్తులు,మాగంటి నాగేష్ ,మహిళలు పాల్గొన్నారు.

## విఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

-విఓఏల సంఘం రాష్ట్ర జేఏసీ కార్యదర్శి శరత్ కుమార్
-ఖమ్మం జిల్లా విఓఏల జేఏసీ ఏర్పాటు

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**
తెలంగాణ వ్యాప్తంగా ఏండ్ల తరబడి పనిచేస్తున్న విఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని విఓఏల సంఘం రాష్ట్ర జేఏసీ కార్యదర్శి శరశరత్ కుమార్,, వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలపరిధిలోని వంశీకృష్ణ పంక్షన్హాల్ జరిగిన ఖమ్మం జిల్లా విఓఏ ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక సంవత్సరాల నుండి చాలీ చాలని డబ్బులతో వెట్టి చాకిరి చేస్తున్నా



ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తమ సమస్యలను పట్టించుకోవట్లేదన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా ఉన్న విఓఏ లను నిర్లక్ష్యం చేస్తే సహించమని వారు హెచ్చరించారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా విఓఏల జేఏసీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జంపాల రమేష్, అధ్యక్షులుగా కాటురి మణి, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల సుశీల, కోశాధికారిగా విజయకుమారి, జాయింట్ సెక్రటరీగా పసుపులేటి శ్రీలక్ష్మి, సెక్రటరీగా భక్తు రాంబాబు, వైస్ ప్రెసిడెంట్గా ముత్తమాల రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జ్యోతిరెడ్డి, పద్మావతి, సలహాదారులుగా బాణోత్ భాస్కర్, సభ్యులుగా అరుణ ప్రసన్న లను ఎన్నుకున్నారు.

# జర్నలిస్టులపై కేసు నమోదును ముక్తకంఠంతో ఖండించిన అఖిలపక్షం

- టీ న్యూస్ సాంబశివరావు సాక్షి ఎడిటర్ ధనుంజయ్ పై కేసులు ఉపసంహరించుకోవాలి
- మీడియాపై అణచివేత ధోరణి మానుకోవాలి
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి రంగారావు
- మీడియాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు: సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు హేమంతరావు
- అక్రమ కేసులు అనేవి మంచిది కాదు: పువ్వల దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు
- కేసు ఉపసంహరించుకునే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదు
- టియుడబ్ల్యూజే టి జె ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- టి యు డబ్ల్యూ జె టి జె ఎఫ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు ఉద్ఘటన





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
యూరియా కొరతతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యను కవరేజ్ కోసం వెళ్ళిన ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో సాంబశివరావు,సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి లపై కేసు నమోదు చేయడాన్ని అఖిలపక్ష పార్టీలు ముక్తకంఠంతో ఖండించాయి. తక్షణమే టీ న్యూస్ బృందంపై సాక్షి ఎడిటర్ పై కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులపై అక్రమ కేసుల అంశంపై టీజీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి సమన్వయకర్తగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, బి ఆర్ ఎస్, టీయూడబ్ల్యూజే ఐ సి యు , న్యూడెమోక్రసీ ఇతర ప్రజా సంఘాలను నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లేందుకు వార్త కవరేజ్ కి వెళ్లిన వారి జర్నలిస్టులపై ప్రభుత్వం నిర్బంధాలు కొనసాగించడం తగదన్నారు. టీవీ ఛానల్ ను పత్రికలను భజన మీడియా గా మార్చుకున్నందుకు పాలకవర్గం ఇలాంటి నిర్బంధాలు ప్రయోగిస్తుందని విమర్శలు చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులపై రచయితలపై దాడులు మరింత పెరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యను వాస్తవమైన విషయాన్ని వార్తా కథనాలుగా రాస్తే తప్పేంటి అని వారు ప్రశ్నించారు? పాలకవర్గాలు మారిన జర్నలిస్టులపై నిర్బంధాలు యధావిధిగా కొనసాగుతున్నాయని భవిష్యత్తులో జర్నలిస్టులపై కేసు నమోదు చేయాలంటే భయపడేలా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సాంబ, నాగరాజు రాజేష్, సాక్షి ఎడిటర్ ధనుంజయ్ లపై కేసులు ఉపసంహరించుకోకపోతే మరోసారి ప్రత్యక్ష ఆందోళనకు నిర్వహించాలని తీర్మానించారు.

### మీడియాపై అణచివేత ధోరణి మానుకోవాలి: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి రంగారావు

స్వతంత్రంగా ఎదగాలనే మీడియా ఆలోచన నిర్బంధల ద్వారా లోపర్చుకోవాలని ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని రాష్ట్ర కార్యదర్శి పి .రంగారావు అన్నారు యూరియా వార్తలను వాస్తవమైన విషయాలను కవరేజ్ చేసినందుకు రాజ్య ద్రోహం కేసు నమోదు చేయడం అన్యాయమన్నారు. బిజెపి పాలిత ప్రాంతాలలో జర్నలిస్టులపై దాడులు మరింత పెరిగాయని ప్రస్తుతం కాంగ్రెస్ కూడా అదే అదే ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. కేసును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### మీడియాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు: సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు బి హేమంతరావు

గత ప్రభుత్వం హయంలో కొనసాగిన నిర్బంధాలే కాంగ్రెస్ హయాంలో కూడా కొనసాగుతున్నాయని సిపిఐ జాతీయ నేత భాగం హేమంత్ రావు అన్నారు. మాకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే కేసులు నమోదు చేస్తామని బెదిరించడం సరికాదన్నారు.బిజెపి పాలిత ప్రాంతంలో దాడులు ఎక్కువయ్యాయని, తెలంగాణలో యూరియా సమస్యను రాసిన నేతలపై రాజ ద్రోహం కేసులు పెట్టడం ప్రజాస్వామ్యం కాదన్నారు.

### అక్రమ కేసులు మంచి సంప్రదాయం కాదు: పువ్వల దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు

జర్నలిస్టులపై మా ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడదని, ఒకవేళ అక్రమ కేసులు బనాయిస్తే అది మంచి సంప్రదాయం కాదని డిసిసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పి.దుర్గ ప్రసాద్ అన్నారు. గోపవరం లో యూరియా సమస్యను ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెప్పాలని అత్యుత్సాహం తో రైతులను రెచ్చగొట్టినట్టు మా దృష్టికి వచ్చిందని రైతు స్వ హస్తాలతో రాసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్టేషన్లో కేసు నమోదు అయిన విషయం తెలిసిందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న అధికార పార్టీలో ఉన్న జర్నలిస్టుల పక్షానే తమ పార్టీ ఉంటుందని పేర్కొన్నారు.

### జర్నలిస్టుల పై వెంటనే కేసు నమోదు చేసే పద్ధతి మానుకోవాలి: రామ్ నారాయణ ఐ జె యు రాష్ట్ర కార్యదర్శి

జర్నలిస్టులు అనగానే వెంటనే కేసు నమోదు చేసి చర్యలు మానుకోవాలని ఐ జె యు రాష్ట్ర కార్యదర్శి రామ్ నారాయణ అన్నారు. జర్నలిస్టులపై కేసు కుటుంబం మీదనే ప్రభావం ఉంటుందని,కానీ దాని ప్రభావం అధికార పార్టీకి అధికారులకు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. యూరియా కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్న కృషిని స్వాగతిస్తున్నాను అని అదే సందర్భంలో కేసులు నమోదు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

### యూరియా కొరత అంశాన్ని కప్పిపుచ్చుకునేందకె కేసులు: బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు

సకాలంలో రైతులకు యూరియా అందించే విషయంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలం అయిందని వాస్తవమైన విషయాలను ప్రసారం చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు? ప్రజలకు వాస్తవాలు తెలియకుండా అడ్డుకునేందుకే మీడియా ప్రతినిధులపై కక్ష సాధింపు కేసులో నమోదు చేసిందని ఆరోపించారు.

### 100శాతం కుట్రపూరితమైన కేసు నమోదు చేశారు: అడ్వకేట్ జె ఎ సి చైర్మన్ తిరుమల రావు

రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిస్టుపై 100 శాతం కుట్రపూరిత మైన కేసు నమోదు చేశారని అడ్వకేట్ చేసి చైర్మన్ తిరుమల రావు అన్నారు. గవర్నర్ ,దేశ ప్రధానిలపై దాడి చేస్తే నమోదు చేసే సెక్షన్స్ పెట్టి చట్ట విరుద్ధంగా నిర్బంధించే కుట్ర ప్రభుత్వం వైపు నుంచి జరిగిందని తక్షణమే కేసు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

### దుర్మార్గమైన చర్య.. అధికారంలో కి రాగానే మారిపోతారా? :లిసి పి ఎం కళ్యాణ వెంకటేశ్వరరావు

యూరియా సమస్య కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టులు పై కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్యని సిపిఎం నాయకులు కళ్యాణ వెంకటేశ్వరరావు అన్నారు. ప్రతిపక్షం నుండి అధికారంలోకి రాగానే జర్నలిస్ట్ ను నిర్బంధిస్తారా అని ప్రశ్నించారు. సిపిఎం సిఐటియు నిరంతరం జర్నలిస్టుల పక్షాన ఉంటుందని తెలిపారు.ఉన్నది ఉన్నట్లు రాస్తే ఉలుకెందుకు ? వృత్తిపరమైన ఆటంకాలు సృష్టిస్తే ఊరుకునేది లేదు లి: ఐ జె యు రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు ప్రభుత్వ వైఫల్యాలను ఉన్నది ఉన్నట్లుగా ప్రజలకు వివరిస్తుంటే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతుందని ఐజెయు నేతల ప్రశ్నించారు? బాధ్యత కలిగిన జర్నలిస్టులకు వృత్తిపరమైన అడ్డంకులు సృష్టిస్తే సహించేది లేదని తిరుగుబాటు ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు. జర్నలిస్టుకు ఎక్కడ అన్యాయం జరిగిన తుది పోరుకు ఐజె యు సిద్ధంగా ఉంటుందని వారు తెలిపారు. జర్నలిస్టుల రక్షణ చట్టం తేవాలి: లికనకం సైదులు చైర్మన్ స్థంబాద్రి మ్యూచివల్ కో – ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వాస్తవమైన విషయాలు టెలికాస్ట్ చేస్తే ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడానికి తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు పోలీసులు ఇతర రాజకీయ నాయకులు స్నేహపూరితంగా వ్యవహరిస్తూ దాడులు కేసులు పెడుతున్నారని. తక్షణమే జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఏకపక్ష నిర్ణయాలతో ప్రభుత్వానికి నష్టం:లిబొల్లం శ్రీనివాస్ కార్యదర్శి వార్త కవరేజీ విషయంలో ఏకపక్షంగా ఆలోచిస్తూ జర్నలిస్టులపై కేసులను నమోదు చేయడం సరైనది కాదని దీని పర్యావసనాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందని శ్రీనివాస్ హెచ్చరించారు.అధికార అహంకారంతో జర్నలిస్టులపై కేసుల నమోదు చేస్తే తిరుగుబాటు బలంగా ఉండేలా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మోహన్ రావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి, క్లైయిమెంట్ తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకుల నరేందర్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ జర్నలిస్టులకు మద్దతుగా మాట్లాడారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వారిలో టీ జె ఎఫ్ టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీ కాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఐ జె యు రాష్ట్ర నాయకులు మురారి ఎలెక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్, కార్యదర్శి మహేందర్, ఐ జె యు నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, నామా పురుషోత్తం,టి జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దుంపటి భాస్కర్, మందుల ఉపేందర్,ఆర్ టీవీ ఉదయ్, 6టివి హరీష్, శ్రీధర్ శర్మ, చక్రవర్తి, అమరవరపు కోటేశ్వర రావు, రామిశెట్టి విజేత , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టెంజు నగర అధ్యక్షులు యాలమందల జగదీష్, కార్యదర్శి అశోక్ ఉపాధ్యక్షులు సాయి, కిరణ్, కల్యాణ్, సాయి, , కొమ్ము ఉపేందర్, జీవన్ రెడ్డి వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు సుధాకర్, రంగా నాగేశ్వర రావు, బాబు,సతీష్, పృథ్వీ, శంకర్,ఫోటో గ్రాఫర్ యూనియన్ నాయకులు రాజు, మహేశ్, స్టార్ శ్రీను, రవి శంకర్ టి జె ఎఫ్ నాయకులు ముత్యాల కోటేశ్వరరావు అంతోటి శ్రీనివాస్,నరేందర్, మోదుగు శ్రీధర్, నల్లమోతు శ్రీనివాస్, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, కూరపాటి నరేష్, ఈశ్వరి, తోట గణేష్,బి శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఎంతో మేలు:-మాజీ కౌన్సిలర్ దారెల్లి పవిత్ర

**వైరారూరల్(సూర్య న్యూస్):-సెప్టెంబర్ 18**

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ కౌన్సిలర్ దారెల్లి పవిత్ర అన్నారు.గురువారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల 11వ వార్డు నందు ప్రాథమిక పాఠశాలలో గ్రేస్ జనరల్ మల్టీ స్పెషాలిటీ తనికెళ్ళ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ శిబిరంలో కౌన్సిలర్ బిపి పరీక్ష చేయించుకోగా నార్మల్ గా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల ఎక్కువగా నివసించే ప్రాంతాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంలో సుమారు నూట 130 మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ రంజిత్,మెడికల్ క్యాంప్ సూపర్వైజర్ అరుణ్ సందీప్,ప్రచార కర్త మోదుగు వినోద్ కుమార్,హాస్పటల్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## హ్యాపీ బర్త్ డే టు యూ సర్...

### -ఘనంగా ఏసీపీ రెహమాన్ బర్త్ డే వేడుకలు.

### -శుభాకాంక్షలు తెలిపిన అర్పివి సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి.



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం జిల్లాలోని వైరా డివిజన్ ఏసిపి రెహ మాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వైరాలో ఏసిపి రెహమాన్ బర్త్ డే వేడుకలు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి ఆధ్వర్యంలో గురువారం వైరా ప్రాంతంలో కేక్ కట్ చేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు..

ఈసందర్భంగా సయ్యద్ సాదిక్ అలి మాట్లాడుతూ.. ఏసిపి రెహమాన్ మరెన్నో జన్మదినిత్సవ వేడుకలు జరుపుకోవాలని, అల్లాహ్ ఆయనకు ఆయు ఆరోగ్యాలు, అష్టఐశ్వర్యాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆర్పీవి సంస్థ నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, సంచార ముస్లిం మైనారిటీ సంఘం నేత సైదా ఖాన్, జర్నలిస్ట్ జానిపాషా తదితరులున్నారు.

## 42 శాతం బీసీ బిల్లు అమలు జరిగిన వెంటనే స్థానిక సంస్థలులి ఎన్నికలు : మంత్రి సీతక్క

**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:**



వైరా మున్సిపాలిటీ రాజశేఖర్ నగర్లో పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరు కిరణ్ నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా పేరుతో విమర్శలు చేస్తోందని విమర్శించారు రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయాల్సింది కేంద్ర ప్రభుత్వనీదే అని అన్నారు .యూరియా పేరుతో రైతులను పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తుందని విమర్శించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నే రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని అన్నారు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేపిస్తామని అన్నారు రాష్ట్రంలో ఉన్న అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు 42% బీసీల బిల్లు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు బీసీ బిల్లు అనంతరం స్థానిక సంస్థలు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు బీసీ బిల్లు అమలు చేసిన వెంటనే ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధం గా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి చెరుకూరి కిరణ్ సూర్యదేవర శ్రీధర్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సైయెంట్ ఫౌండేషన్- ఐసిటి అకాడమీ ఆధ్వర్యంలో పారిశ్రామిక అభివృద్ధి శిక్షణ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సైయెంట్ ఫౌండేషన్ – ఐసిటి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆరు రోజుల ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ట్రైనింగ్ విజయవంతంగా నిర్వహించబడింది .ఈ కార్యక్రమంలో విద్యార్థుల కోసం పారిశ్రామికతపై ప్రత్యేక శిక్షణను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ సైయెంట్ ఫౌండేషన్ మరియు ఐసిటి అకాడమీ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తు కెరీర్లో కీలకమైన పాత్ర పోషిస్తుందని, ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలు విద్యార్థులను భవిష్యత్తులో విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాయని, కార్యక్రమానికి బీజం పోసిన ఐసిటీ అకాడమీ, ట్రైనర్ సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు, విద్యార్థుల భవిష్యత్తు ఎదుగుదలలో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ మా కళాశాలలో నిర్వహించిన ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ట్రైనింగ్ లో ఫైనల్ ఇయర్ విద్యార్థులు 40 మంది పాల్గొనడం చాలా ఆనందదాయకమని, విద్యార్థులు చదువుతో పాటు పారిశ్రామికతపై అవగాహన పొందడం, భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం ఎంతో అవసరమని,ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యాపార ప్రణాళికలు, నాయకత్వ లక్షణాలు మరియు సృజనాత్మక ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం లభించిందని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులు పారిశ్రామికత, నాయకత్వం, వ్యాపార ఆలోచనల రూపకల్పనలో కొత్త నైపుణ్యాలు అలవర్చుకున్నారు. భవిష్యత్తులో వారు స్టార్టప ్లు, ఆవిష్కరణలు, కొత్త వ్యాపార ప్రణాళికలతో ముందుకు సాగేందుకు ఇది ఒక బలమైన పునాది అవుతుంది.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ట్రైనర్ సుబ్బారావు పర్యవేక్షణలో 12-09-2025 నుండి 18-09-2025 వరకు నిర్వహించారు. ఈ శిక్షణలో విద్యార్థులు వ్యాపార ఆలోచనల రూపకల్పన, ప్రాజెక్ట్ ప్రణాళిక, మార్కెటింగ్ వ్యూహాలు, మరియు స్టార్టప్ అవకాశాలపై విలువైన జ్ఞానాన్ని పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలోట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మన్మోహన్ తివారి మరియు ఫైనలియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత చేతి పంపులు ఏర్పాటు

### -సిడిఎ కార్యదర్శి ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రెవ ఎనోష్ కుమార్

**కల్లూరు సెప్టెంబర్18(సూర్య న్యూస్):**





మండల పరిధిలో పేరువంచ యన్టీఆర్ కాలనీ, చంద్రుపట్ల గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో 1.60 లక్షల రూపాయలతో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపులను గురువారం సిడిఏ కార్యదర్శి,ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలియజేయటం జరిగిందన్నారు. ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా 1.60 లక్షల రూపాయల విలువగల ఉచిత చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.మండల పరిసర ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోట గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఉచితంగా చేతిపంపులను వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు వారిని పూల మాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,తాళ్లూరి సుమన్, పూర్ణచంద్రరావు, గొల్లమండల ప్రసాద్,కాటమనేని వెంకటేశ్వరరావు, బొక్క వెంకటేశ్వర్లు, ఇనపనూరి ముత్తయ్య ,వల్లభనేని రవి గ్రామస్తులు,మాగంటి నాగేష్ ,మహిళలు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకులు కా"కొంగర సీతారామయ్య ని పరామర్శించిన భూక్యా వీరభద్రం

**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-**



సిపిఎం వైరా పట్టణ సీనియర్ నాయకులు కొంగర సీతారామయ్య ని గురువారం బ్రాహ్మణపల్లిలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పరామర్శించారు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకు న్నారు. అనారోగ్యా నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు, ఆయన తో పాటు డివిజన్ కమిటీ సభ్యులు తోము సుధాకర్, వారి కుమారుడు పార్టీ పట్టణ నాయకులు కొంగర సుధాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు

**- ఇల్లందు డిఎస్పీ చంద్రభాను**

**-ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం**





**ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)-**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని వినోభా నగర్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 70 ద్విచక్ర వాహనాలను, 03 ఆటోలను, ఒక కారును సీజ్ చేయడం జరిగింది. అనంతరం వినోభా నగర్ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇల్లందు డిఎస్పి చంద్రభాను పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక, సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని తెలిపారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మండలంలోని పలు గ్రామాల్లో సేవా పక్షం కార్య క్రమాలలో భాగంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జుబ్బురు రమేష్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి రామాలయ ప్రాంగణం, రాజాపురం గ్రామంలోని ప్రధాన సెంటర్లో ఉన్న చెత్తాచెదారాలను బిజెపి నాయకులు శుభ్రం చేశారు.ఈ సందర ్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈనెల 17 న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవాపక్ష కార్యక్రమాలు అక్టోబర్ 2 వరకు మండలంలో నిర్వహిస్తున్నామని, ఆ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి జటంగి కృష్ణ, జిల్లా నాయకులు బాల వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగళ్ళ నరసింహారావు, రాచకొండ వెంకటేశ్వరరావు, కార్యదర్శి మొగిలి రామకృష్ణ, చిన్నం అప్పారావు, పుల్లూరి వెంకట్ గౌడ్, గ్రామస్తులు చిల్లపల్లి వెంకటేశ్వరావు, రాఘవరపు వెంకటేశ్వరరావు , పాల్గొన్నారు.

# గాదె నర్సిరెడ్డికి అరుదైన గౌరవం





**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) -**

మండలంలోని మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన గాదె నర్సిరెడ్డికి ఆదర్శ రైతు అనే అరుదైన గౌరవం దక్కింది. చిన్ననాటి నుండి పత్తి ,వరి, మిర్చి ఇతర పంటలు సాగు చేసుకుంటూ తనకు తెలిసిన మోరంపల్లి బంజర్, బుడ్డగూడ ెం, సోంపల్లి గ్రామాలకు రైతులకు కూడా వ్యవసాయ రంగ మెలకువలను తెలియజేస్తూ తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడి సాధిస్తూ ఉండటంతో వ్యవసాయ శాఖ అధికారులు గాదె నర్సిరెడ్డి పండిస్తున్న పంట పొలాలను పలుదాపాలు పరిశీలించి ఆదర్శ రైతుగా ఎంపిక చేశారు. దీనితోపాటు హారుదల పంటలను సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు మునగ తోట వేశారు. దీని ద్వారా వచ్చే లాభాలను ఇతర పంటల పెట్టుబడులకు ఉపయోగ పడుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా వ్యవసాయానికి యోగ్యంగా లేనటువంటి భూములలో జామాయిల్ తోటలు వేసి ఎకరానికి 30 నుంచి 40 టన్నుల మేరకు దిగుబడి వస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగంలో రాణిస్తూ తనకు శాతనైనంత సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న అటువంటి గాదె నర్సిరెడ్డిని ఆదర్శవంతంగా తీసు కొని ముందుకు సాగాలని మోరంపల్లి బంజర్ గ్రామంలో బుధవారం హైస్కూల్ , గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆదర్శ రైతుగా ఎంపిక చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మణ్ రావు గ్రామపంచాయతీ కార్యదర్శి భవాని,హైస్కూల్ ఉపాధ్యాయులు బాలు గ్రామ పెద్దలు కైపు సుబ్బరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మృతిని కుటుంబానికి రూ పది వేల ఆర్థిక చేయూత : తోట రామారావు





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల 47, 48 వ డివిజన్లలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ పది వేల చొప్పున ఆర్థిక చేయూత ఇస్తున్నామని మాజీ కార్పొరేటర్ తోట రామారావు తెలియజేశారు. డివిజన్లలో గల వెంకటేశ్వర నగర్, బొక్కల గడ్డ, సారధి నగర్ ప్రాంత స్థానిక నివాసితులైన కందుకూరి అనసూయ మ్మ(70), చిన్న ఉప్పలమ్మ (70) , తేమాలి శివదాస్( 87) ,సయ్యద్ యూసుఫ్ మియా(78) గురువారం వయోభారంతో మృతి చెందారు. వారి మృతి పట్ల బిఆర్ ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబాలను వారి ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిపిస్తూ మృతుల పార్థివ దేహం పై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. ఆర్థికంగా వెనుకబడిన చిన్న ఉప్పలమ్మ, తేమాలి శివ దాస్ కుటుంబాలకు దహన సంస్కరణ నిమిత్తం విరివిగా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, కిషన్ నాయక్ బాబా, గోపాల్, కునుపూరి మహేష్ రవీందర్, మధు, గుత్తి నవీన్ పాల్గొన్నారు.

# ఆచార్య బన్న అయిలయ్యకు 'మనకాలపు జాషువా' సాహిత్య పురస్కారం

**- 28న ఖమ్మంలో ప్రదానం**

**- జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్వా శ్రీనివాస్ రావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు**



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఆచార్య బన్న అయిలయ్యకు ' మనకాలపు జాషువా' సాహిత్య పురస్కారాన్ని ఈ నెల 28న అందజేయనున్నట్లు జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్వా శ్రీనివాస రావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . ఖమ్మంలోని జెడ్పీ సమావేశం మందిరంలో 28న సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి గిరజా మనోహర్ బాబు, ఆచార్య వై. చిన్న అప్పయ్య, డాక్టర్ బి. రాములు, ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఇంకా ఈ సభకు కొత్తపల్లి గురుప్రసాద్, పంజాల ఐలయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, వురిమళ్ళ సునంద, డాక్టర్ బాలు నిర్మల గౌరవ అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని జాషువా అభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# జూలూరుపాడులో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

**-ఆధార్ కేంద్రం లేకపోవడంతో అవస్థలు పడుతున్న ప్రజలు**

**-ప్రజల సమస్యపై కలెక్టర్ దృష్టి సారించాలని కోరిన చాంద్ పాషా**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-**

జూలూరుపాడు మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా డిమాండ్ చేసారు.మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు, ప్రజలు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. జూలూరుపాడు మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ కేంద్రం లేకపోవడంతో మండల ప్రజలు ప్రక్కన ఉన్న మండలాకు వెళ్లి ఆధార్ నమోదు చేసుకోవడం,తప్పులను సరి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.గతంలో కొన్నిరోజులు తాత్కాలిక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసారని,ఆ కేంద్రాన్ని ఎందుకు నిలిపివేసారో తెలియక ప్రజలు గందరగోళానికి గురౌతున్నారని పేర్కొన్నారు.మండల ప్రజల అవసరాలను జిల్లా కలెక్టర్ గుర్తించి తక్షణమే జూలూరుపాడులో శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా కోరారు.

# టేకులపల్లి మోడల్ స్కూల్ లో శిక్షణా సదస్సు

**-ప్రిన్సిపాల్ రూపస్‌కు సత్కారం**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

రాష్ట్ర ఐసిడిఎస్ డైరెక్టర్ ఆదేశాలతో పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ స్కూల్లో మూడు రోజులపాటు నిర్వహిం చిన పోషన్ బి పడాయి బి శిక్షణ సదస్సు విజయవంతంగా ము గించారు. పౌష్టికాహారం, ఆరో గ్యం, విద్య వంటి అంశాల ఆధా రంగా తల్లాడ, కల్లూరు, పెను బల్లి మండలాల పరిధిలోని 102 మంది అంగనవాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల జ్యోతి ఏసిపిడిఓ రత్తమ్మ, సూపరిండెంట్లు రాజ్యలక్ష్మి, మల్లేశ్వరి, అనురాధ, సుజాత, భవాని, టెక్నికల్ అసిస్టెంట్ పృథ్వి, స్థానిక అంగన్వాడీ టీచర్స్ వెంకట పద్మ, విజయమ్మ, రత్నకుమారి పాల్గొన్నారు. శిక్షణ సదస్సు విజయవంతం ముగించిన సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి. రూపస్ ని ఘనంగా సత్కరించారు.

# కొమ్ముగూడెం దేవాలయంలో అమ్మవారి నగలు అపహరణ

**రెండున్నర లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు,రూ 12వేలు చోరీ**
**ఆలయ తలుపులు పగులగొట్టి దొంగతనానికి పాల్పడిన దుండగులు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్న్యూస్)**
మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో ఉన్న పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి నగలు అపహరణకు గురయ్యాయి.గురువారం ఉదయం ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు వచ్చిన పూజారి శ్రీనివాస శర్మ ఆలయ వద్దకు వచ్చారు.అప్పటికే ఆలయ తలుపులు పగలగొట్టి ఉండడాన్ని చూసి గ్రామస్తులకు తెలిపారు.ఆలయం వద్దకు చేరుకున్న గ్రామస్తులు బుధవారం రాత్రి దుండగులు ఆలయ తలుపులను పగులగొట్టి అమ్మవారి ఆభరణాలను దోచుకెళ్ళి ఉంటారని గుర్తించారు.ఆలయంలో దొంగతనం జరిగిన సమాచారాన్ని జూలూరుపాడు పోలీసులకు తెలిపారు.అమ్మవారికి సంబంధించిన 10 గ్రాముల బంగారపు మంగళసూత్రం,4 గ్రాముల చిన్న మంగళసూత్రం,5 గ్రాముల కమ్మల బుట్టలు,2 గ్రాముల ముక్కుపుడక,15 తులాల వెండి పట్టీలు,మెట్టెలు, పూజకు ఉపయోగించే వస్తువులు అపహరణకు గురినట్లు గ్రామస్తులు పోలీసులకు తెలిపారు.చోరీ ఘటనపై వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రవి పేర్కొన్నారు.మండలంలో వరుస దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.దొంగలు వరుసగా దొంగతనం ఘటనలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసురుతున్నట్లు గ్రామాల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు.

# జూలూరుపాడులో పాఠశాల జోనల్ ఆటల పోటీలు

**–ఆటల పోటీల నిర్వహణ పై తగు సూచనలు చేసిన ఎంఈఓ జూంకిలాల్**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల జోనల్ స్థాయి ఆటల పోటీలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.ఈ పోటీల నిర్వహణపై మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ జోనల్ పాటల పోటీల్లో అండర్ 14,17 బాల బాలికలకు వాలీబాల్, కోకో, కబడ్డీ ఆటల పోటీలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. క్రీడా నియమాలను పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా పోటీలు సజావుగా నిర్వహించాలని సూచించారు. పోటీల నిర్వహణకు క్రీడా స్థలాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపకొల్లు,జూలూరుపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కె మీరా సాహెబ్, లక్ష్మీనరసయ్య, చంద్రుగొండ పిడిలు బి సృజనా,సిహెచ్ లక్ష్మయ్య, జూలూరుపాడు మండలంలోని పీడీలు బి అరుణ కుమారి, సిహెచ్ యుగంధర్, డి సురేఖ, ఆర్ కనకమ్మ,జి నాగేశ్వరరావు, బి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా సింగరేణి మెడికల్ అండ్ వాల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు 4 ఇంక్లైన్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు బుధవారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు.ఈ ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ రెహనా, వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరయిన 60 మందికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించిన, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో, పాటించవలసిన పద్ధతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఎం.ఆర్.కే.ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ఐఎన్టియూసి యూనియన్ గోపు కుమార్, 4 ఇంక్లైన్ గ్రామ సెక్రెటరీ బి. నర్మదా, 4 ఇంక్లైన్ ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ పి.వై. జయ లక్ష్మి, గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యూ జిల్లా 3వ మహాసభలో నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక



కొర్వగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉర్దూగర్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 16,17 తేదీలలో జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) జిల్లా మహాసభలు ఎంతో స్ఫూర్తిదాయకంతో జరిగాయని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ తెలిపారు. మొదటి రోజు పట్టణంలో విద్యార్థి ప్రదర్శన, రెండవ రోజు ప్రతినిధుల సభలో గత మహాసభ నుండి జరిగిన విద్యార్థి ఉద్యమ కార్యక్రమాలను చర్చించుకొని భవిష్యత్ ఉద్యమ కార్యక్రమాలను రూపొందించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.జిల్లా నూతన కార్యవర్గంజిల్లా అధ్యక్షుడు వి విజయ్, జిల్లా ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి,జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి డి అరుణ్ ,కోశాధికారి పల్లవి , కార్యవర్గ సభ్యులుగా ప్రశాంతి, దీపిక, లోకేష్, రాజేష్, సందీప్, సంతోష్, జీవన్, జంపన్న, దిలిప్, సాయి కిరణ్ జిల్లా నూతన కార్యవర్గాన్ని 19 మందితో అందులో నాలుగు కోఆప్షన్ లతో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలను రూపొందించి ఆమోదించుకోవడం జరిగిందన్నారు.



# ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ దిష్టిబొమ్మ దగ్ధం






కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– ఏఐటీయూసీ నాయకులు ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వారిపై అనుచిత పాట రాసి చర్వాణి మాధ్యమంలో పెట్టి శునక ఆనందం పొందుతున్నారని ఐఎన్ టియుసి నేతలు ద్వామెత్తారు. గురువారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ పక్కనగల చౌరస్తాలో ఐఎన్టియుసి నాయకుల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడమైనది. అనంతరం వక్తలు మాట్లాడుతూ వ్యక్తిగత మాటలు మాట్లాడటం మంచిది కాదని, భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసినచో ఐఎన్టీయూసీ సహించబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతంబర్రావు, జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజేశ్వరరావు, సెంట్రల్ కమిటీ బ్రాంచ్ కమిటీ, ఫిట్ సెక్రెటరీలు, బ్రాంచ్ సెక్రటరీలు కమిటీ మెంబర్స్, పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**



గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి జరిగింది స్థానికులకు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని శుద్ధ వాగు తండా కు చెందిన బానోతు శ్రీను పనుల నిమిత్తం కాకవాయి వెళ్లి తిరిగి తన గ్రామం అయిన శుద్ధ వాగు తండాకు తన ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని మెదడు బయటికి వెళ్లి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు కలరు ఆ రూట్లో ఆకేరు ఉండటం తో ప్రతిరోజు నిత్యం రాత్రి సమయాల్లో ఇసుక ట్రాక్టర్లు నడుపుతూ ఉంటారని మృతుని ప్రమాదానికి ఇసుక ట్రాక్టర్ తగిలి ఉంటుందని అనుమానిస్తున్నారు.

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే

**–మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్**

కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం నగరపాలక సంస్థలోని 29వ డివిజన్ న్యూ గొల్లగూడెం నందు మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ దంపతుల చే గురువారం అమ్మవారి కర్ర పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్తగూడెం ప్రజలు, న్యూ గొల్లగూడెం వార్డు ప్రజలందరూ కూడా ఈ దసరా అమ్మవారు తొమ్మిది పూజలు అందుకొని వార్డు ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలు, సిరిసంపదలతో ఎటువంటి ఇబ్బంది కలగాకుండా ఆ అమ్మవారి ఆశీస్సు ఎల్లవేళలా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పవన్ కని కుమార్ రామచంద్రారెడ్డి రింకు, రామకృష్ణ, వేణు,వార్డు పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలను విస్మరిస్తున్న ఏఐటీయూసి

**-మా నాయకుడిని విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతాం**
**-కొత్తగూడెం ఐఎన్.టీయూసి నేతలు**




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత కార్మికుల సమస్యలు తీర్చడంలో మొకం చాటేసి, కార్మికులకు అందుబాటులో లేని ఏఐటీయూసి నాయకులు ఐఎన్.టీయూసి నాయకులను విమర్శించడం సరైంది కాదని ఐఎన్.టీయూసి నేతలు హెచ్చరించారు. గురువారం కొత్తగూడెం ఐఎన్.టీయూసి కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఐఎన్.టీయూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ మాట్లాడారు. హైదరాబాద్ లో ఈ నెల 12 న జరుగవలసిన స్ట్రక్చర్ సమావేశానికి హాజరుకాకుండా కార్మికుల సమస్యలపై ఏమీ మాట్లాడకుండానే వేణు దిరిగి వెళ్లిపోయిన ఏఐటీయూసి నాయకులకు ఐఎన్.టీయూసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ని విమర్శించే హక్కులేదని ఘాటుగా విమర్శించారు.స్ట్రక్చర్ సమావేశంలో సింగరేణి అధికారులతో సమావేశమై కార్మికులకు రావాల్సిన లాబాలవాటా, కార్మికులకు సంబంధించిన మారుపేర్ల సమస్య, వివిధ కారణాలతో డిస్మిస్ అయిన కార్మికుల గురించి, మెడికల్ అన్ఫిట్, ట్రాన్స్ఫర్ పాలసి ఇంకా యితర సనస్యలపై చర్చించి, పరిష్కరించవలసిఉండగా మాట్లాడలేక, చేతకాక, తోక ముడుసుకొని వేణుదిరిగి పారిపోయిన ఏఐటీయూసి నాయకులకు ఐఎన్.టీయూసి నాయకులను నిలదీసే ధైర్యం ఎక్కడిదని ప్రశ్నించారు. 50 సంవత్సరాలకు పైబడి కార్మిక రంగంలో విశిష్ట సేవలందిస్తూ, కార్మికుల మనసులను గెలుసుకున్న నాయకుడు, అనునిత్యం సింగరేణి కార్మికుల, ఉద్యోగుల, కాంట్రాక్టు %ం%ర్మికుల శ్రేయస్సుకై, సంస్థ మనుగడకై శ్రమిస్తున్న కార్మిక నాయకుడు జనక్ ప్రసాద్ అని అన్నారు. అనాదిగా సింగరేణి కార్మికుల రక్త మాంసాలను తింటున్న ఏఐటీయూసి రక్తపింజరులారా ఇదే మా హెచ్చరిక అని, భవిష్యత్తులో నిరాధారమైన, నిర్మానాత్మకాంకాని విమర్శలు చేస్తే సాహించేదిలేదని, మీకు తగిన విదంగా బుద్ధి చెప్పడానికి ఐఎన్.టీయూసి సిద్ధంగా ఉందన్నారు. కార్మికులు మీకు గుర్తింపు సంఘముగా పట్టం కడితే మీరు వారి సమస్యల పరిస్కారానికి పాటుపడకుండా సొంత పనులు చేసుకుంటూ, స్వలాభాపెక్షతో కార్మికులను, వారి కళలను విస్మరిస్తున్నారని, మీ వ్యవహారమంతా కార్మికులు, ఉద్యోగులు గమనిస్తూనే ఉన్నారన్నారు. సమయం వచ్చినప్పుడు కార్మికుల కోపాగ్నికి, తీర్పుకు ఏఐటీయూసి నాయకులు, మీ యూనియన్ బలికాకా తప్పదన్నారు. ఐఎన్.టీయూసిని కానీ ఐఎన్.టీయూసి నాయకులను కానీ విమర్శించడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలోఐఎన్.టీయూసి ప్రధాన కార్యదర్శి కేడం ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి.రాజేశ్వర్ రావు, ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ. రజాక్, కార్పొరేట్ ఉపాధ్యక్షుడు ఎస్.పీతాంబర్ రావు, ఏరియా చీఫ్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎస్.కె.గౌస్,ఐఎన్.టీయూసి నాయకులు జి.సీతారం, సకినాల సమ్మయ్య, ఎస్.మధుసూదన్ రావు (చిన్ని), ఎం.శ్రీనివాస్, కె.వెంకటస్వామి, ఎం.డి.జానీ ఇక్బాల్, మహబూబ్ పాషా, బోలె మియా, జె.రాయమల్లు, ఎస్.రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత స్వయం ఉపాధి వృత్తి విద్యా శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష.



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ.ఏ క్లబ్ లో సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్ మొదలగు వృత్తి విద్య శిక్షణను ఆర్థిక సంవత్సరం 2024–25 లో పూర్తి చేసిన మహిళలకు గురువారం రాత పరీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు జి.మధురవాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణను పొందిన మహిళలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఉండాలన్నారు. నిరుద్యోగతను తగ్గించుటకు మహిళలకు, గృహిణులకు ఈ అవకాశం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ వృత్తి శిక్షణను నేర్చుకున్న మహిళలు తమ ద్వారా ఇతరులకు జీవనోపాధి కల్పించే విధంగా ఉండాలని తెలియజేశారు.కొత్తగూడెం ఏరియా లోని రామవరం, గౌతంపూర్, రుద్రంపూర్, ధన్బాద్ సేవ సెంటర్స్ లలో టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్ కోర్సులలో వృత్తి శిక్షణను పొందిన మొత్తం 108 మంది మహిళలకు సి.ఈ.ఆర్ క్లబ్, రుద్రంపూర్ లో రాత పరీక్ష నిర్వహించగా 99 మంది హాజరైయ్యారు. అదేవిధంగా సత్తుపల్లి లోని శిక్షణను పొందిన 90 మంది మహిళలకు షాపింగ్ కాంప్లెక్స్ పి.వి. నరసింహా రావు కాలనీలో రాత పరీక్ష నిర్వహించారు. 2023–24 బ్యాచ్ అభ్యర్థులకు పాస్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.ఈ పరీక్ష నిర్వహణ హైదరాబాద్ నుండి వచ్చిన సెంట్రల్ కో ఆర్డినేటర్ డి. శివ కుమార్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు తో పాటు, పద్మజా కోటి రెడ్డి , లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత, సత్తుపల్లి లేడీస్ క్లబ్ సెక్రటరీ ఎన్. ఉషశ్రీ ప్రహ్లాద్, కొత్తగూడెం ఏరియా సేవ కో–ఆర్డినేటర్ సిహెచ్.సాగర్, సేవా సెక్రటరీ వై. అనిత, ఇతర వృత్తి శిక్షణ ఇచ్చు అధ్యాపకులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని కేశవాపురం– జగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారంను పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, భూక్యా గిరిప్రసాద్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

– నేడు శ్రీ శివాలయంలో నందీశ్వర స్వామివారి అభిషేకం

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో మాసశివరాత్రి సందర్భంగా ప్రదోషకాలంలో సాయంత్రం 5.30 ని?లకు శ్రీ నందీశ్వరస్వామివారికి పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన పూజా కార్యక్రమములు అనంతరం నీరాజన మంత్రపుష్పం నిర్వహించబడును.

– ఈ నెల 20 న ఆలయంలో "రుద్రహెూమం"

"మానశివరాత్రి" సందర్భంగా ఈ నెల 20 న "రుద్రహెూమం" ఉదయం 9.00గం౦ఎల నుండి మధ్యాహ్నం 1.00 గం? వరకు ఆలయ ఆవరణలో గల యాగశాలలో అత్యంత వైభవంగా, శాస్త్రోక్తముగా నిర్వహించబడును. కలియుగములో మానవులకు సంప్రాప్తించే కష్ట, నష్టముల నుండి విముక్తి కలిగించే మహిమాన్వితమైన హెూమం రుద్రహెూమమని పురాణాల ద్వారా తెలుస్తున్నది. ఇట్టి రుద్రహెరీమములో పాల్గొన్న వారికి రుద్రుడు (శివుడు) కష్టములు, దారిద్ర్యము, రుణబాధలు, ఇతర ఇబ్బందుల నుండి విముక్తులను చేసి ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలను కలుగచేయును. ఈ రుద్రహెూమంలో పాల్గొను భక్తులు ముందుగా గానీ, అదే రోజు గానీ రూ.1,516/– లను కట్టి గోత్రనామములు నమోదు చేసుకొని హెూమంలో పాల్గొనగలరు. పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదము అందచేయబడును. ప్రత్యేక్షంగా పాల్గొనలేని భక్తుల పేర సంకల్పం చేసి హెూమము నిర్వహించబడును. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించగలరు.

## అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి: వద్దిరాజు

**– 48వ డివిజన్లో దుర్గా మాత ఆగమన ఉత్సవాలు**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)–దుర్గామాత ఆశీస్సులు ఖమ్మం జిల్లా ప్రజలందరిపై ఉండాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆకాంక్షించారు. అమ్మవారి చల్లని చూపుతో జిల్లాలో కరువు కాటకాలు లేకుండా, పాడిపంటలతో సస్యశ్యామలం కావాలని వేడుకున్నారు. గురువారం రాత్రి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్లు తోట రామారావు, తోట గోవిందమ్మల ఆధ్వర్యంలో నెలకొల్పిన దసరా అమ్మవారి విగ్రహం వద్ద ఆగమన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్రను ఆయన అభిమానులు భారీ బాణాసంచా, డప్పుల మోత మధ్య స్వాగతించారు. ఈ సందర్భంగా తోట రామారావు అధ్యక్షతన జరిగిన సభలో రవిచంద్ర మాట్లాడారు. హైదరాబాద్ నగరానికే పరిమితం అయ్యే ఆగమన వేడుకలు ఖమ్మం లో కూడా నిర్వహించడం అభినందనీయం అన్నారు. తొమ్మిది రోజులపాటు ఇక్కడ జరిగే పూజా వేడుకల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం తోట బ్రదర్స్ పుట్టినరోజు వేడుకలను సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించారు.

**పొంగులేటి వ్యాఖ్యలను ఖండించిన వద్దిరాజు**

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉద్దేశించి బచ్చాగాడు అని చేసిన వ్యాఖ్యలను ఎంపీ రవిచంద్ర ఖండించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు పొంగులేటి అదే బచ్చగాడితో స్నేహం చేసిన విషయం మరిచారా..? అని ప్రశ్నించారు. ఆ బచ్చా గాడే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించాడనే విషయం గుర్తెరగాలని అని అన్నారు. కేటీఆర్ పై మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలకు భవిష్యత్లో ప్రజలే సమాధానం చెప్తారని ఎంపీ రవిచంద్ర అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మున్నూరు కాపు సంఘం నాయకులు ఆకుల గాంధీ, తోట రమేష్, తోట లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లు అంకితభావంతో పనిచేయాలి!

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.



కామేపల్లి మండల రైతు వేది కలో కామేపల్లి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లకుఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ఎన్. దయామణి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలకు పోషన్ భీ, పడయి భీ కార్యక్ర మంలో భాగంగా మూడు రోజులు శిక్షణ తరగతులు నిర్వహించామని. రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యా ప్రాముఖ్యత, సిలబస్ అనుగుణంగా టీచర్ లెర్నింగ్ మెటీరియల్ తయారి, బాల్యంలోనే పిల్లల అంగవైకల్యం గుర్తించడంపై శిక్షణ తరగతులు నిర్వహించామని తెలిపారు.

పోషణ భీ, పడాయి భీ కార్యక్రమం అంగన్వాడి కేంద్రాలను పోషకాహార కేంద్రాలుగా మాత్రమే కాకుండా విద్యను అందించే కేంద్రాలుగా మార్చుడం, బాల్యంలోనే మాతృభాషలో నాణ్యత గల స్కూలు బోధన అందించడమే లక్ష్యం తో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అంగన్వాడీలు శిక్షణ పొంది పిల్లలకు నాణ్యత కూడిన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు. వి లలితమ్మ. జీ కృష్ణకుమారి. పి లక్ష్మి అంగన్వడి టీచర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# కేజీబీవీ వర్కర్ల జీవితాల్లో వెలుగులు నింపండి

## - చలో ఏస్పీడి కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని... సెప్టెంబర్ 22న చలో ఎస్పీడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టియుసిఐ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్,వర్కర్స్ అసోసియేషన్(టి యు సి ఐ)ఆధ్వర్యంలో పెనుబల్లి మండలలో ఉన్న కేజీబీవీ యుఆర్ఎస్ ల వద్దసమావేశం నిర్వహించారు. టియుసిఐ జిల్లా కోశాధికారి ఏ. శరత్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 475 కేజీబీవీలలో వేలాదిమంది వర్కర్లు, నాన్ టీచింగ్, సిబ్బంది విద్యాభివృద్ధికి దోహదపడుతున్నా వారి జీవితంలో వెలుగులు లేవని అన్నారు. కనీస వేతనాలు లేక దుర్భర జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు 2016లో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చిన ప్రభుత్వం వేతనాలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. పాలకవర్గ ప్రభుత్వాలకు బలమైన పోరాటాలు ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కరించు కోగలమని అన్నారు. వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని పని భారం తగ్గించి విద్యార్థుల సంఖ్యకు కనుగుణంగా పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి వర్కర్లకి నైట్ డ్యూటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వర్కర్లందరూ జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జ్యోతి, కరుణ, కోటిలింగం, పద్మ, కరుణకుమారి, కృష్ణవేణి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఇలా ఐతే ప్రయాణం సాగేదెలా?

- నిత్యం ప్రమాదాలు.... చోద్యం చూస్తున్న అధికారులు
-వెన్నవల్లి దారి యమలోకానికి రహదారి
-పట్టించుకోని ఆర్ అండ్ బి, ఎన్ హెచ్ అధికారులు

కల్లూరు,సెప్టెంబర్18(సూర్య న్యూస్):





మండల పరిధిలోని పెద్ద కోరుకొండి నుంచి వెన్నవల్లి వెళ్లాలి అంటే ప్రాణాలు అరచేతులో పెట్టుకొని వెళ్లాల్సిందే.ఎప్పుడు ఏ ప్రమాదాలు జరుగుతాయో అని భయభ్రాంతులకు గురి అవుతు వాహనదారులు ప్రయాణం చేయాల్సివస్తుంది.మండలంలో నేషనల్ హైవే రావటం మండలానికి ఒక అదృష్టంగా భావిస్తున్న ప్రజలు అదే తరుణంలో పెద్ద కోరుకొండి, వెన్నవల్లి గ్రామస్తులు మాత్రం భయభ్రాంతులతో బ్రతుకుతున్నారు. ఈ గ్రామాల వారు రాకపోకలు సాగించాలి అన్న, రైతన్నలు పొలం పనులకు ఈ దారికి వెళ్లాలి అన్న మరలా తిరిగి వస్తామో? రామో? ఎక్కడ జారిపడి లేదా వచ్చిపోయే భారీ వాహనాలైన అధిక లోడుతో వచ్చే లారీల క్రింద గాని అధిక లోడుతో వచ్చే ట్రాక్టర్ల కింద కానీ పడతమేమోనని బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో రోడ్డు నిండా గుంతలు నీళ్లతో ఎక్కడ ఏ గుంట ఉంటుందో కనపడకుండా ఉండి రాకపోకలకు ప్రాణ సంఘటనగా మారినది. ద్విచక్ర వాహనదారులు ఎంతోమంది ఈ ఆర్ అండ్ బి రహదారిపై జారీ క్రిందపడి వారి వాహనాలు అదేవిధంగా చాలా బలమైన గాయాలు తో ఆస్పత్రి పాలై ఉన్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఎన్నిసార్లు నేషనల్ హైవే అధికారులకు ఆర్ అండ్ బి అధికారులకు మా గోడు విన్నవించుకున్న ఏ ఒక్కరు పట్టించుకునే నాధుడే లేక ఈ నేషనల్ హైవే రోడ్డుకు మట్టి తోలకం ప్రారంభించినప్పటి నుంచి మా ఇళ్ళ నిండా మా పంట పొలాల నిండా దుమ్ము నుండి పంట పొలాలు నష్టం ఐ ఇంటి నిండా దుమ్ము ఉండి అనేక రోగాలు పాలవుతున్నాము ఇకనైనా మా గోడు విని ఈ సమస్యకు పై అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని రెండు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.....

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలలో నిధులు జమ
- తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-





అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు.మేకలతండ గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, మేడిదపల్లి గ్రామంలో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణ పనులకు, తిమ్మక్కపేట గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కుక్కలతండా గ్రామంలో ఖమ్మం-వరంగల్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి కుక్కల తండా వయా భూక్యా తండ వరకు 3 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ఇదే గ్రామంలో గతంలో 25 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, ప్రస్తుతం మరో 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు, మంచినీటి పథకానికి 5.5 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జిలు పెంచామని అన్నారు.గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీతారాం రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ బీరోలు సొసైటీ అధ్యక్షులు రామ సహాయం నరేష్ రెడ్డి మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వనవాసం నరేందర్ రెడ్డి నల్లమల్ల ప్రతాప్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు మాజీ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి పోట్ల కిరణ్ రామ సహాయం అరవింద్ రెడ్డి లంజపల్లి శ్రీనివాస్ మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ ఇస్లావత్ ఎంటెక్ రవి నల్లబెల్లి లింగన్న గుగ్గిళ్ళ అంబేద్కర్ గోళ్ళ లింగయ్య మోర విజయపాల్ రెడ్డి మెంటం వెంకటేశ్వర్లు రావుల వెంకటరెడ్డి వరిగడ్డి సాగర్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు చలో హైదరాబాద్

**-లంబాడీల ఆత్మగౌరవ సభకు అత్యధిక సంఖ్యలో తరలి రావాలి**

**-బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్**

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

ఓయూ విద్యార్థుల, లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 19న శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ సభకు ఖమ్మం జిల్లా నుండి బంజారా బిడ్డలు భారీగా తరలి రావాలని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ సభతో రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ప్రతి ఇంటికొక వ్యక్తి తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఖమ్మంలోని




ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌టిల మధ్య కొంతమంది చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎంఎల్‌ఏ తెల్లం వెంకట్రావ్‌పై చర్యలైనా తీసుకోవాలి లేదా సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను వెంటనే ఉపసంహరించుకునేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఒక జాతిపై ఘోరాతిఘోరమైన ఆరోపణలు జరుగుతుంటే ముఖ్యమంత్రి స్పందించకుండా చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. అందుకే ప్రతి తండాలో, ప్రతి గ్రామంలో బంజారాలను మేల్కొలిపేందుకు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే చొరవ తీసుకుని ఈ సున్నితమైన సమస్యను పరిష్కరించకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఓట్లు మావి, సీట్లు మీవా అంటూ ప్రశ్నించారు. అందుకే తాము ఉద్యమ బాట పట్టామని, అందులో భాగంగా జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అలాగే ఈ నెల 28న మానుకోటలో జరుగనున్న సభనూ జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ధరావత్ వీరన్న, ధరావత్ ప్రసాద్, ధరావత్ ఉపేంద్రమ్మ, భూక్యా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడల పోటీలకు శ్రీ చైతన్య విద్యార్థులు



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

చదువులోనే కాదు ఆటల్లోనూ శ్రీ చైతన్య విద్యార్థులు తమ సత్తా చాటారు చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్.విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యంగా శ్రీ చైతన్య విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని విద్యా సంస్థల డైరెక్టర్ మల్లెం మల్లెంపాటి శ్రీవిద్య అన్నారుఇటీవల సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన ఖమ్మం జిల్లా క్రీడల పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి ఎంపికైన శ్రీ చైతన్య ఒలంపియాడ్ విద్యార్థులు అండర్ 16 విభాగం కబడ్డీలో సోను, వివేక్, జగన్, అండర్ 16 బాలికల విభాగం కబడ్డీలో సాన్విరెడ్డి, శ్రీ చందన, శ్రీజ మరియు నవితారెడ్డి ఈనెల సెప్టెంబర్ 20న నిజామాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల పోటీకి ఎంపికయ్యారు. గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటలలోనూ ముందు ఉంటారని రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం గర్వంగా ఉందని తెలిపారు. ఎంపికైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. మాట్లాడుతూ క్రీడల పోటీలలో ఏడుగురు విద్యార్థులు ఎంపిక కావడం శ్రీ చైతన్య విద్యార్థులు గా నిలవడం ఆనందదాయకం అని, ఎప్పటికైన శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల డీజీఎం చేతన్ మాధుర్, ప్రిన్సిపల్స్ శర్మ ,అర్జున్, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, జోనల్ పి.ఈ.టి నాగరాజు, పీఈటీలు శివకృష్ణ, రాము, గోపి, నవ్య వెంకటి, ఉపేందర్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై మరియు బెల్ట్ అందజేసిన పూర్వ విద్యార్థులు...

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**



మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు టై మరియు బెల్ట్ లను గురువారం కూసుమంచి మండల విద్యాశాఖ అధికారి బివి రామాచారి మరియు నాయకన్ గూడెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం రవీందర్ రెడ్డి అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులైన కిలారు రామారావు మరియు కొండపల్లి జయపాల్ రెడ్డి 12వేల రూపాయలు ఖర్చుపెట్టి టై బెల్టులను సమకూర్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయం చేస్తూ మానవతా విలువలను పెంపొందించాలని కోరుతూ పూర్వ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా చేతన ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు బహూకరించబడిన టీవీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు రమాదేవి, నరసయ్య, నాగేందర్, భారతి పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 20న జాబ్ మేళా నిర్వహణ ....

**-జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్**

**-ఎం.ఎస్.ఎన్. లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ నందు 200 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఎం.ఎస్.ఎన్. లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ లో ప్రొడక్షన్ ట్రైనీగా ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 20న శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరంలో పాస్ ఔట్ అయిన ఇంటర్ ఎంపీసీ/ బైపీసీ, ఎం.ఎల్.టి., బ్రిడ్జి కోర్సు/ ఫార్మా టెక్ అర్హత గల 18 నుండి 25 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 15 వేలు ఉంటుందని అన్నారు. అంతేకాకుండా డిగ్రీ బి.ఎస్సీ చదువు కోవడానికి ఆర్థిక సహాయం, వసతి సౌకర్యం ఎం.ఎస్.ఎన్. లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మొత్తం 200 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9154679103 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పి.ఎం. వికసిత్ భారత్ ఉద్యోగ యోజన పథకాన్ని వినియోగించుకోవాలి..

**- ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ శ్రీనివాస్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (PMVBRY) పథకాన్ని 2025 ఆగస్టు 1 నుండి ప్రారంభించినట్లు, అవసరమైన ఉద్యోగులు, యాజమాన్యులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్-II వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి అవకాశాలను పెంపొందించడం, యువతలో ఉపాధి సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం, సామాజిక భద్రతను మెరుగు పరచడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు.ఈ పథకం క్రింద కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల జీతం (గరిష్టంగా ?15,000) రెండు విడతలుగా నేరుగా ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, అదేవిధంగా, కొత్త ఉద్యోగులను నియమించే తయారీ రంగం యజమానులకు ప్రతీ ఉద్యోగి పైన నెలకు 3 వేల వరకు ప్రోత్సాహకం 2 సంవత్సరాల పాటు అందజేయబడుతుందని, తయారీ రంగానికి ఈ సౌకర్యాలు నాలుగేళ్లపాటు వర్తిస్తాయని వివరించారు.

యజమానులు తప్పనిసరిగా ఎంప్లాయర్ పోర్టల్ లోని PMVBRY link ద్వారా నమోదు చేసుకోవాలని సూచిస్తూ, మరిన్ని వివరాల కోసం వరంగల్ పీఎఫ్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ శ్రీ వై. డి. శ్రీనివాస్ సూచించారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు శాస్త్రీయంగా నిర్వహించాలి

**-పిఆర్టీయు అర్బన్ మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ఇటీవల ఖమ్మం అర్బన్ మండలంలో జరిగిన ఉపాధ్యాయుల సర్దుబాటులో జరిగిన తప్పిదాలను వెంటనే సరి చేయాలని పిఆర్టీయు అర్బన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు బి రవికిరణ్ పేర్కొన్నారు ఖమ్మం అర్బన్ మండలంలో కొన్ని స్కూళ్లలో జూనియర్లను కాకుండా సీనియర్లను సర్దుబాటు చేశారని ,అదేవిధంగా కొన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయులను కేటాయించలేదని ,అదేవిధంగా కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కు మించి ఉపాధ్యాయులను కేటాయించారని తెలిపారు. జరిగిన పొరపాట్లను సరిచేసి అందరికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఏ దర్గయ్య ఎస్ సత్యనారాయణ ఆర్ రంగారావు అచ్యుతరావు బి మురళి కృష్ణ కే నవీన్ కుమార్ కె వెంకట కుమారి కరుణ సునీత జయ జ్యోతి సంధ్య తదితరులు పాల్గొన్నారు

# రేషన్ షాపులో ఆకస్మిక తనిఖీలో బయటపడ్డ అక్రమాలు...

**-సాలెబంజర షాప్ కు 86క్వింటా ల.76కేజీలో**

**-పంపిణీ చేసింది 7క్వింటాల 31కేజీలు మాత్రమే**

**-డీలర్ల పై క్రిమినల్ కేసులు పెట్టాలి**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



మండల పరిధిలోని సాలబంజర గ్రామంలో ప్రజా పంపిణీ చేయాల్సిన షాపును జిల్లా సివిల్ సప్లై అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామానికి చెందిన రేషన్ కార్డులు ప్రకారం సెప్టెంబర్ నెలలకు సంబంధించిన 86 కింటాల76 కేజీలు కేటాయించిన రైస్ ను పంపిణీ చేయాల్సి ఉండగా కేవలం 7 క్వింటాల 31 కేజీ మాత్రమే పంపిణీ చేసి 79 క్వింటాల45 కేజీల రేషన్ బియ్యాన్ని బయటకు పంపించినట్లు అధికారులు గుర్తించారు.స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేయగా కేవలం 1 క్వింటా మాత్రమే స్టాక్ గా చూపించారు.1వ తేదీ నుండి 18వ తేదీ వరకు పంపిణీ చేసి మిగిలిన నిలువను కేవలం ఒక క్వింటా మాత్రమే చూపించడంతో డీలర్ భిక్షు అక్రమాలు బయటపడ్డాయి. డీలర్ భిక్షుపై 6ఏ కేసు నమోదు చేసి గుర్తించిన పంపిణీ చేయని రేషన్ బియ్యాన్ని సమీప షాపు యందు భద్రపరిచేందుకు డీఎస్ఓ చందన్ కుమార్ అప్పగించారు.పంపిణీ చేయాల్సిన బియ్యం కొద్దిగా వచ్చిందంటూ ప్రచారం చేసి అధిక ధరలకు విక్రయించి లబ్ది పొందుతున్న డీలర్ పై క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రజల కోరుతున్నారు.

## చావా భద్రమ్మకు నివాళులర్పించిన : సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని....



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.... మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో చావా పుల్లయ్య సతీమణి చావా భద్రమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గురువారం ముత్యాల గూడెం చేరుకొని చావా భద్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,సిపిఎం పాలేరు నియోజకవర్గ కార్యదర్శి బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు గొడవర్తి నాగేశ్వరరావు, మల్లెల సన్మ%శీ%తరావు, సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, చేగొమ్మ సొసైటీ చైర్మన్ బదేటి శీను ,వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి సోమనబోయిన కృష్ణ, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి పై అవగాహన



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) హెచ్ఐవి అనేది చాలా ప్రమాదకర మైన వ్యాధిని అది చాప కింద నీళ్ల వ్యాప్తి చెందుతుందని యువకులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆదర్శమండల సమైక్య కార్యాలయంలో అద్యకసి మీటింగు గురువారం నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ రోగాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డి ఆర్ పి శివయ్య హెచ్ఐవి ఎయిడ్స్ లపై అవగాహన చేశారు. హెచ్ఐవి అనేది సుఖ వ్యాధి మానవ సంబంధాలతో (శారీరక సంబంధం) చాప కింద నీరులాగా వ్యాప్తి చెందుతుందని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలి



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 18 : ఏఐటీయూసీ 20వ తేదీ శని వారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా మూడో మహాసభ సందర్భంగా వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని కోరుతూ మున్సిపాలిటీ మేనేజర్ నాగేశ్వరరావును ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అండగట్టడానికి భవిష్యత్తు పోరాటాల రూపకల్పనకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడానికి ఈ జిల్లా మూడో మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు తెలిపారు అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలు చేయడానికి ఈ మహాసభ వేదిక కానుందని వివరించారు. ఈ మహాసభకు మున్సిపాలిటీ నుంచి ప్రతి కార్మికులు తరలి వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు మున్సిపాలిటీ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు అధ్యక్షులు ఊడల కృష్ణ ,కార్యదర్శి వజేర్మియా ,సుధాకర్, చార్లెస్, చిన్న శీను జయమ్మ తదితరులు మేనేజర్ కు గురువారం వినతి పత్రం అందజేశారు.

## "ట్విట్టర్ టిల్లు ...! ముందు నీ ఇంటిని... పార్టీని చక్కబెట్టుకో!!"

- కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్
- "మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావో... ఇండియాలో ఉంటావో తెలీదు" అంటూ సెటైర్లు
- "జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో దమ్ముంటే సత్తా చూపించు" అని సవాల్





ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ : "నీకు విజన్ ఉందా? నీ నాన్నకు ఉందా తెలుసుకో కేటీఆర్ ... ముందు నీ ఇంటిని, నీ పార్టీని చక్క బెట్టుకో... మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావా... ఇండియాలో ఉంటా వా అన్నది కూడా రాష్ట్ర ప్రజలకు సందేహమే. దమ్ముంటే రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీ పార్టీ సత్తా చూపిం చండి" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేటీఆర్ కు సవాల్ విసిరారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 80కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరగా వారికి మంత్రి స్వయంగా కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాటు ప్రజల కలలను ఛిద్రము చేసిందని మండిపడ్డారు. వారి హయంలో "ఒకే ఒక లక్ష ఇళు ప్రతి సంవత్సరం కట్టివుంటే, పది లక్షల పేద కుటుంబాలకు గృహాలు అందేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లలో మునిగిపోయింది. పాము కొర్రల్లో విషం పెట్టుకున్నట్టే, వీరంతా ఒళ్ళంతా విషం నింపుకుని తిరుగుతున్నారని" ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు గట్టి




బుద్ధి చెప్తారని, అసెంబ్లీ , లోక్ సభ ఎన్నికల్లోనే ప్రజలు వారిని పక్కన పెట్టేశారని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ వచ్చాక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, టీపీసీసీ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, బొర్రా రాజశేఖర్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, కళ్ళెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, ప్రతాపనేని రఘు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి, భుజంగ రెడ్డి, వీరా రెడ్డి, భాస్కర్ నాయక్, ప్రద్యుమ్న చారి, సంగయ్య, వెంకటనారాయణ, తోట వీరభద్రం, కర్లపూడి భద్రకాళి, బానోత్ దివ్య, బానోత్ హరి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజ శ్రేయస్సు...

-సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం...

-రుక్కమ్మ జీవితం ఆదర్శప్రాయం...





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం రూరల్ విద్యతోనే సమాజం శ్రేయస్సు చెందుతుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన మల్లిడి రుక్కమ్మ ఈనెల 9 వ తేదీన మరణించారు. ఈ సందర్భంగా సీతారాంపురం గ్రామంలో గురువారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లిడి అప్పయ్య -రుక్కమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు రమేష్ బాబు లక్ష రూపాయలతో తయారు చేయించిన 40 స్కూల్ బల్లాలను సీతారాంపురం,కొండాపురం ప్రాథమిక పాఠశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ... రుక్కమ్మ జీవితం ఆదర్శప్రాయమని ఎంతోమంది కమ్యూనిస్టు కార్యకర్తలకు అన్నం వండి పెట్టిన మహా తల్లి అన్నారు. అప్పయ్య ఇల్లు కమ్యూనిస్ట్ కార్యకర్తలకు ప్రధాన స్థావరంగా ఉండదన్నారు. వారి కుమారుడు రమేష్ బాబు పేదల పట్ల చూపిస్తున్న ప్రేమ,వాత్సల్యం వేల కట్టలేనివి అన్నారు. రమేష్ బాబు ఉన్నత శిఖరాల అధిరోహించి పేద ప్రజలకు అండగా ఉండాలని తమ్మినేని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ... సీతారాంపురం గ్రామ పాఠశాలను దత్తత తీసుకుంటానని, భవిష్యత్తులో పాఠశాలకు అవసరమైన టీవీ, ఇతర మౌలిక సదుపాయాలు ఒక్కొక్కటిగా అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ బాబును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్,ఖమ్మం 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు,సీపీఎం నాయకులు తమ్మినేని వీరభద్రయ్య, రంగారావు,కాంగ్రెస్ నాయకులు దండ్యాల వెంకటేశ్వరరావు,నాగండ్ల శ్రీనివాసరావు,మల్లిడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ లక్ష్యం నెరవేర్చాలి

-మండల విద్యాశాఖాధికారి బీ. చలపతిరావు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ నిరక్షరాస్యులైన వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు చేపట్టిన ఉల్లాస్ లక్ష్యం ను నెరవేర్చాలని మండల విద్యాశాఖాధికారి బీ. చలపతిరావు సూచించారు. ఉల్లాస్ కేంద్రాలకు గురువారం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...15 ఏళ్ల కు పైబడిన నిరక్షరాస్యులను గుర్తించాలని సూచించారు. తొలి విడతలో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలని సూచించారు. స్వశక్తి సంఘాల మహిళలు, ఉపాధి హామీ పథకం కూలీలు,ఐసీడీఎస్ లబ్ధిదారులలో నిరక్షరాస్యుల గుర్తించాలని సూచించారు. రాయటం, చదవటం,చిన్న లెక్కలు చేయటం నేర్పించాలని అన్నారు. చదువు ద్వారా ఎలాంటి మోసాలకు గురి కాకుండా ఉంటారని అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో వాలంటీర్లు కు ఇప్పటికే శిక్షణను అందించినట్లు తెలిపారు. మండలం నూరు శాతం అక్షరాస్యత మండలం గా జిల్లాలో ఆదర్శంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి ప్రసాద్,వెంకటేశ్వర్లు, పుష్కర్,గ్రామ దీపికల సంఘం ప్రతినిధి రాజపుత్ర పార్వతి బాయ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

# ప్రజా ఉద్యమ నాయకుడు, పోరాట యోధుడు ఎస్ డి జియావుద్దీన్

- సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం
- ఉత్తమ ఉపాధ్యాయుడు, నిజాయితీపరుడు జియావుద్దీన్ సార్ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఉపాధ్యాయ ఉద్యమ సారథి, యుటిఎఫ్ ఉద్యమంలో చెరగని ముద్ర వేసిన జియావుద్దీన్ మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి
- నిజాయితీ, నిస్వార్ధ,నిగర్వి జియావుద్దీన్ సార్ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్
- పాలేరు నియోజకవర్గ సిపిఎం ఉద్యమంలో తిరుగులేని ముద్ర పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్
- జియావుద్దీన్ వారసత్వాన్ని నిలబెడతాం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, ఐద్వా -నాయకురాలు చింతల మౌనిక, ఎస్డి జావిద్
- ఎస్ జి జియావుద్దీన్ సంస్మరణ సభలో వక్తలు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ప్రజా ఉద్యమాల నాయకుడు, ఉపాధ్యాయ ఉద్యమ సారథి ఎస్ డి జివుద్దీన్ అని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు.... స్థానిక సుబ్లేడ్ గ్రామంలో ఎస్డి జియావుద్దీన్ గారి సంస్మాన సభ కు సిపిఎం పార్టీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శీను అధ్యక్షత వహించగా, ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న తమ్మినేని వీరభద్ర మాట్లాడుతూ జియావుద్దీన్ తన జీవితకాలం గిరి పుత్రుల కోసం సర్వే చేశారని, తన పదవీ విరమణ తర్వాత సిపిఎం పార్టీలో పనిచేసి, ప్రజా ఉద్యమాలు నిర్మించారని ఆయన అన్నారు. జియావుద్దీన్ గారి జీవితం నేటి యువతకు ఆదర్శమని , జియావుద్దీన్ గారి ఆశయాలు ముందుకు తీసుకుపోతామని అన్నారు. ఈ సందర్భంగా హాజరైన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడు, సామాజిక కారుడు, నిజాయితీపరుడు జియావుద్దీన్ అని అన్నారు. ఆయన మరణం సుబ్బు లేడు గ్రామం , సిపిఎం పార్టీకే కాక అందరి ప్రజలకు తీరని లోటు అన్నారు.. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ జియావుద్దీన్ సార్ నిజాయితీపరుడు,నిగరవి, నిస్వార్ధపరుడు అని ఆయన చూపించడం వాటిలో చివరిదాకా నడవాలని అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో తిరుమలాయపాలెం మండలంలో జియావుద్దీన్ సిపిఎం పార్టీకి వెళ్ళలేని కృషి చేశారని, ఈ నియోజకవర్గంలో ఆయన చెరగని రగని ముద్ర వేశారని అని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ జియావుద్దీన్ వరసత్వాన్ని నిలబెడతామని, ఆయన ఏ సిద్ధాంతం కోసమైతే చివరిదాకా పనిచేశారు, ఆ సిద్ధాంతం కోసమే చివరిదాకా పనిచేస్తామని ఆయన వరుసతో నిలబెడతామని ఆయన



అన్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శ్రీను, ఐదవ నాయకురాలు చింతల మౌనిక మాట్లాడుతూ భవిష్య ఉద్యమాలు జియా గారి ఆదర్శంతో పని చేస్తామని అన్నారు.

ఈ సందర్భంగా నవ తెలంగాణ జనరల్ మేనేజర్,జియావుద్దీన్ కుమారుడు ఎస్ డి జావిద్ మాట్లాడుతూ మా నాన్నగారి ఆశయాలు ముందుకు తీసుకెళ్తామని, చివరి వరకు సిపిఎం పార్టీలో కొనసాగుతామని తెలియజేశారు. ఈ సంస్మరణ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందులు రాజేంద్రప్రసాద్, గొర్రెపటి రమేష్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజా పందా మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, తుళ్లూరు నాగేశ్వరరావు వశపుంగు వీరన్న దాసరి మహేందర్ పోలిపొంగు ముత్తయ్య రామసాయం నరేష్ రెడ్డి తంబూరి దయాకర్ రెడ్డి కొప్పుల అశోక్ చావా శివరామకృష్ణ బెల్లం శ్రీనివాస్ మందుల ఎన్నబోయిన రమేష్ రావుల వెంకటరామిరెడ్డి బింగి రమేష్ అంగిరేకుల నరసయ్య కొమ్ము నాగేశ్వరరావు నెర్సుల వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోవింద సురేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల నాగభూషణం ఇతర పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# రోబోటిక్ ట్రైలేటరల్ మోకాలి మార్పిడి ద్వారా సరికొత్త జీవితాన్ని అందించిన యశోద హాస్పిటల్స్

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**




యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ చీఫ్ కన్సల్టెంట్ , ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఉదయ్ కృష్ణ మైనేని మాట్లాడుతూ దీర్ఘకాలికంగా రెండు మోకాళ్లలో తీవ్రమైన ఆస్టియో ఆర్థరైటిస్ తో బాధపడుతున్న కంచికచర్లకు చెందిన 62 ఏళ్ల పురుషుడు లెనిన్ బాబు రాయల ద్విపార్శ్వ రోబోటిక్ టోటల్ నీ రీప్లేస్మెంట్ విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు . దీర్ఘకాలిక ద్విపార్శ్వ మోకాలి నొప్పి , కీళ్ల దృఢత్వం నడవడానికి ఇబ్బంది వంటి సమస్యలతో శ్రీ లెనిన్ బాబు యశోద హాస్పిటల్ కు వచ్చారని , ఇది అతని రోజువారీ కార్యకలాపాలను గణనీయంగా ప్రభావితం చేసిందని , క్లినికల్ పరీక్షలు డయాగ్నస్టిక్ ఇమేజింగ్ రెండు మోకాళ్లలో అధునాతన ఆస్టియో ఆర్థరైటిస్ ఉన్నట్లు నిర్ధారించాయి. దీనితో ఆయనకు రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అవసరమని డాక్టర్లు నిర్ధారించి ఈ ప్రక్రియను జూన్ 24 , 2025న చీఫ్ కన్సల్టెంట్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఉదయ్ కృష్ణ మైనేని, బృంద సభ్యులైన కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ట్రామా అండ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ రవీష్ అజ్మీరా అధునాతన స్మిత్ అండ్ నెఫ్యూ కొరి రోబోటిక్ సిస్టమ్ ను ఉపయోగించి , ఉన్నతమైన మన్నిక తక్కువ బరువు కలిగిన ఆక్సీనియం ప్రొస్థేసిస్ ఇంప్లాంట్లను ఈ సర్జరీలో ఉపయోగించారు అని అన్నారు . "రోబోటిక్ కీళ్ల మార్పిడి బోన్ కట్స్ మరియు అమరికలో గతంలో ఎన్నడూ లేనంత ఖచ్చితంగా చేయడానికి వీలవుతుందని , ఇది కీళ్ల జీవితకాలం మరియు రోగి జీవనశైలిని మెరుగుపరచడంలో కీలకం . శ్రీ లెనిన్ బాబు కేసు ఆధునిక పద్ధతులు , ముందస్తు రోగ నిర్ధారణ నిపుణుల సంరక్షణతో కలిపితే , తిరిగి నడవడం జీవన నాణ్యతను అత్యుత్తమంగా ఎలా పునరుద్ధరించగలవో రుజువు చేస్తుందని యశోద హాస్పిటల్స్ హిప్ %డ% మోకాలి రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్. ఉదయ్ కృష్ణ మైనేని ఎం.ఎస్ ఎం. సి .హెచ్ (ఆర్థో, యు. కే) బృంద సభ్యులైన కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ట్రామా అండ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్. రవీష్ అజ్మీరా లు అన్నారు . సర్జరీ తర్వాత పేషెంట్ కు క్వాడ్రిసెప్స్ మరియు హామ్ స్టింగ్ బలోపేతం , మోకాలి రోమ్ వ్యాయామాలు వాకర్ సహాయంతో నడిపించడం అంకితమైన పేజియోథెరపీ లభించింది . వీటి వలన త్వరగా లేచి నడవడమే కాకుండా అత్యంత తక్కువ సమయంలోనే నొప్పి కూడా తగ్గడంతో ఆరోగ్యమైన స్థితిలో అతను డిశ్చార్జ్ చేయబడ్డారు . విజయవంతంగా నిర్వహించిన ఈ సర్జరీ ఆర్థోపెడిక్ విభాగంలో యశోద హాస్పిటల్స్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుంది . కీళ్ల రుగ్మతలతో బాధపడుతున్న పేషింట్లకు రోబోటిక్ సర్జరీ , కంప్యూటర్ నావిగేషన్ వంటి అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుంది . గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు ( సికింద్రాబాద్ , సోమాజిగూడ , మలక్ పేట్ , హైటెక్ సిటీ ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ . వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే , అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు . చురుకైన నాయకత్వం మరియు బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది . పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది . అరుదైన మరియు సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది . యశోద గ్రూప్ మెడిసిన్ మరియు సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ మరియు సబ్ స్పెషాలిటీలో అదునాతన రోగనిర్ధారణ మరియు చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం మరియు అధునాతన విధానాలను నిర్వహిస్తుంది . భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది . సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందని డాక్టర్లు తెలిపారు .

# ముగిసిన అంగన్వాడీల శిక్షణ కార్యక్రమం

**- ఎంపీడీవో ఆఫీసులో మూడు రోజులపాటు అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం..**



**తిరుమలా యపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అంగన్వాడి సెంటర్ల నుండి గత మూడు రోజులుగా ఎంపీడీవో ఆఫీసులో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోసిషన్ బి పడాయిబి అనే కార్యక్రమం పై కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కొత్త పథకాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో చేపట్టాలని నవ చేతన ఆదర్శ శీలం అనేవి కొత్త పథకాలను తీసుకొచ్చారు ఇందులో భాగంగా ఒకరోజు పోషణ గురించి రెండవ రోజున పిల్లలకు గ్రోతింగ్ ఏ విధమైన పోషక పదార్థాలు అందించాలి అనే విషయాల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ప్రస్తుతం అంగన్వాడి ద్వారా అందిస్తున్న పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను ఇంకా మెరుగుపరిచి పిల్లలకు ఏ విధంగా గుర్తు వస్తుంది అనేది తెలుసుకునేలా అంగన్వాడి కేంద్రాల నుంచి సరఫరా చేయాలని తద్వారా అంగన్వాడీల కేంద్రాలకు పిల్లల సంఖ్య పెరగటం ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన పెరిగి పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు అలవాటు చేస్తారని తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో సి డిపిఓ కవిత సూపర్వైజర్ సావిత్రి చిన్న సావిత్రి లక్ష్మి ఉమా పుష్ప యుడిసి రామారావు మరియు మండలంలోని అన్ని అంగన్వాడీ సెంటర్ల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

# నూతన టెక్నాలజీతో ఖమ్మంలో బడ్జెట్ బార్బర్ సేవలు..

**-ఖమ్మం మమత రోడ్ లో నూతన బడ్జెట్ బార్బర్ ద్వితీయ బ్రాంచ్ ను ప్రారంభించి నిర్వాహకులు కొంగర రమేష్ ను అభినందించిన డాక్టర్ తుమ్మల యుగంధర్, -డాక్టర్ తుమ్మల యుగంధర్‌కు , యలమందల జగదీష్, శ్రీనివాస్, కొంగర రమేష్ ల కృతజ్ఞతలు...**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఏఐ నూతన టెక్నాలజీతో యువకులకు న్యూ ఫ్యాషన్ తో కూడిన హెయిర్ క్రాఫ్ లను తక్కువ సమయంలో అందంగా తయారు చేస్తున్న నూతన బడ్జెట్ బార్బర్ నిర్వాహకులు కొంగర రమేష్ సేవలు అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని గొల్లగూడ రోడ్ మమతా హాస్పిటల్ ఎదురుగా బడ్జెట్ బార్బర్ ద్వితీయ బ్రాంచ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ యువతకు కావాల్సిన ఫ్యాషన్లను తక్కువ సమయంలో తక్కువ ధరతో సేవలందించడం హర్షణీయమని ఆయన అన్నారు. గత 30 ఏళ్లుగా ఈ వృత్తిలో రాణిస్తూ లక్షలాదిమంది యువతను ఉపాధి వైపుకు ప్రోత్సహిస్తూ... రమేష్ సేవలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బ్రాంచిల ఏర్పాటు జరగాలని అనేక మందికి ఉపాధిని చూపుతూ రమేష్ ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత డాక్టర్ తుమ్మల యుగంధర్ కు నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎలమందల జగదీష్ , గు%శీ%డవల్లి శ్రీనివాసరావు స్వాగతం పలుకగా, నిర్వాహకులు కొంగర రమేష్ పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కొంగర రమేష్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు బడ్జెట్ బార్బర్ సిబ్బంది డాక్టర్ తుమ్మల యుగంధర్ ను షాలువాతో ఘనంగా సత్కరించారు.. బడ్జెట్ బార్బర్ సెలూన్ ను సందర్శించి శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ సాదిక్ అలి.

వినూత్న పద్ధతులు, నూతన టెక్నాలజీతో ఖమ్మం నగరానికి బడ్జెట్ బార్బర్ సెలూన్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి వారి సేవలు, బ్రాంచ్ లను విస్తరించేస్తున్న నిర్వాహకులు కొంగర రమేష్ ను. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి గురువారం సెలూన్ ను సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం కొంగర రమేష్.. ఆర్పివి జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఖమ్మం సిటీ సెంటర్ లైబ్రరీ చైర్మెన్ మహమ్మద్ అశ్రీఫ్, నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, కుక్కల మహేష్, టిఆర్ఎస్ నాయకులు చిరుమామిళ్ల నాగేశ్వరరావు, దుబ్బాకుల వినయ్, జర్నలిస్ట్ జానీపాషా, రియల్టర్ ఉపేందర్, బిటిఎస్ రాజేష్, ఆర్పివి పాండురంగాపురం 4వ డివిజన్ గౌరవ సలహాదారులు యాసిన్ తదితరులు పాల్గొన్నారు..




## పాఠశాలల క్రీడా పోటీలపై సమావేశం



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**
స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలపై మండల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఎంఈఓ మురళీమోహన్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. 14.. 17.. సంవత్సరాల బాల బాలికలకు కబడ్డీ, ఖో -ఖో,వాలీబాల్ అథ్లెటిక్స్, పోటీలు నిర్వహిస్తారు. వేదిక బనిగండ్లపాడు సెంటెన్స్ స్కూలులో ప్రైవేటు యాజమాన్యం ఆధ్వర్యంలో పాఠశాలలు నిర్వహణ చేపట్టనున్నారు.దసరా సెలవులు అనంతరం అక్టోబర్ 13, 14 తేదీల్లో ఆటల పోటీలు నిర్వహిస్తారని ఎంఈఓ మురళీమోహన్ రావు తెలిపారు. కార్యక్రమంలో ప్రైవేటు యాజమాన్యం పాఠశాలల సూర్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు మారాబత్తుల జమలయ్య, నరాల సాంబశివరెడ్డి, మారబత్తుల. నాగేశ్వరరావు, ఎస్.కె. అజీమ్, తల్లపురెడ్డి గోపిరెడ్డి, షేక్.ఫాతిమా, వెంకటేశ్వరరావు, వేణు, రవికుమార్, వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని ఎస్ఐగా ఎన్ వీరేందర్......

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
చింతకాని నూతన ఎస్ఐగా ఎన్ వీరేందర్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో సత్తుపల్లిలో పనిచేసిన వీరేందర్ చింతకాని ఎస్ఐగా నియమించబడగా ఇప్పటివరకు



చింతకాని ఎస్ఐ గా పని చేసిన ఎస్కే నాగుల్ మీరా ఖమ్మం హెడ్ కోటర్స్ కు బదిలీ పై వెళ్లారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అన్ని స్థానాలలో పోటీ

**-బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన వారు గురువారం పార్టీలో చేరారు.అంతకు ముందు పార్టీ పిలుపు మేరకు సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

సర్పంచ్లు, ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాలలో పోటీ చేసేందుకు పార్టీ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో వైద్య శిభిరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు,బాజా రామకృష్ణ,సూరపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినిద్దీన్, కందరబోయిన వెంకటరమణ,అల్లి భూలక్ష్మి,కొండ హర్షవర్ధన్, దేశబోయిన వేణుబాబు,రమేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి తగాదాలు పరిష్కరించాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమల పాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామానికి చెందిన దారమళ్ళ వెంకటేశ్వర్లు తన సొంత స్థలంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకుంటుండగా, తన స్థలానికి తూర్పుదిశగా ఉన్న పోలేపొంగు రాధాకృష్ణ మరియు పోలేపొంగు. పిచ్చయ్య. దక్షిణ దిశలో ఉన్న దారమళ్ళ తిరపయ్య, సందీప్ అనే వ్యక్తులు తన ఇంటి నిర్మాణాన్ని జరగకుండా అడ్డుకుంటున్నారని ఒకవేళ ఇంటి నిర్మాణం చేపట్టినట్లయితే నిన్ను చంపుతామని బెదిరిస్తున్నారని తన ప్రాణాలకు ముప్పు ఉందని చెబుతూ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది నిందితులపై చర్యలు తీసుకోవాలని పోలీసువారిని అభ్యర్థించడం అయినది .

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కూసుమంచి గురుకుల విద్యార్థులు....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అసోసియేషన్ కబడ్డీ పోటీల్లో మహాత్మా జ్యోతిబా పూలే (నాయకన్ గూడెం)కూసుమంచి విద్యార్థులు ఏ.నాగరాజు 9వ తరగతి, యస్.విఘ్నేష్ 10వ తరగతి అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో విజయం సాధించి, రాబోయే 35వ తెలంగాణ రాష్ట్ర అంతర్‌జిల్లాల సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు (నిజామాబాద్) ఎంపికయ్యారు.ఈ సందర్భంగా బీసీ గురుకుల ఆర్‌సీఓ సీహెచ్. రాంబాబు మాట్లాడుతూ ఈ విజయం విద్యార్థులకు ప్రేరణాత్మకమైందన్నారు. క్రీడలలో కృషి, పట్టుదలతో రాణించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మరింత ప్రతిభ కనబరుస్తారని నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పేరబోయిన మల్లయ్య, పీఈటీ నరసింహ, పీడీ వెంకటరావుతో పాటు ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది అందరూ విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.